07&08/2013 జులై & ఆగస్ట్ - 2013

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)


గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి


**విషయసూచిక**


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రొసెస్ ప్రీ వ్యూ | 3-09 |
| 3. లైఫ్ మెంబర్స్ లిస్ట్ | 10-14 |
| 4. ఫస్ట్ ఆరిజిన్ | 15-21 |
| 5. పులిసిన అసూయా ద్వేషములు | 22-24 |
| 6. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 25-28 |
| 7. మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు-యోగ విషయములు | 29-31 |
| 8. మిత్ర వాక్యములు | 32-33 |
| 9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 34-41 |
| 10. యోగ జీవితము | 42-43 |
| 11. మనయోగము-పారిభాషకపదవివరణ-ఫోర్స్ | 44-46 |
| 12. పరి ప్రశ్న -డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషములు | 47-49 |
| 13. గ్రంధ పరిచయం | 50-51 |
| 14 సత్య యోగం లో సత్యవతి | 51-55 |
| 15. ప్రత్యేక సాధన దినములు | 56 |



**భక్తి రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక**

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671




## సభ్యులకు విజ్ఞప్తి

2013వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోష్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

SBH A/C No:62203042790, J.Narayana Murthy

IFSC code No: SBHY0020815

లో జమచేసి మాకు వారి అడ్రసుతెలియ చేయవలసినది.

ఎడిటర్

జె.నారాయణమూర్తి


అడ్రస్ :

**J. Narayana Murthy**, Cell: 98495 22671,

12-118, Janapadu Road, Piduguralla - 522 413,

Guntur Dist., A.P.


మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోష్ట్ చేసిన వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. □□□□□□ అడ్రసు ఉన్నవారు వారి □□□□ అడ్రసును తెలిపిన వారికి □□□□□□ ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాపెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

గత సంచిక తరువాయి ....

మాస్టరుగారు మొత్తము 34 మెరిడియన్ నామములను ఇచ్చినారు .వాటిలో మొదటి నామమును గురించి మనము ఇప్పుడు పరిశీలించుదాము. మనము గతములో మెరిడియన్ గురించి వ్రాసుకున్న విషయములను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది నామమును పరిశీలించవలసి ఉన్నది. మెరిడియన్ అనగా మన మూలము రూపస్థితికి వచ్చుటకు అది తీసుకున్న అనేక స్థాయిలలో ముఖ్యస్థాయిలను మెరిడియన్‌లగా గమనించవలయును. మన గ్రహ కుటుంబమునకు సూర్యుడు ఏవిధముగ ముఖ్యాతి ముఖ్యమో అదే విధముగ ప్రతి ఇండివిడ్యువల్ లోని మెరిడియన్ లెవెల్స్ ఆ మెరిడియన్ లెవెల్స్‌లో అవి ముఖ్యాతి ముఖ్యము. అనగా ప్రతి లెవెల్ లో సూర్యుని అంశలయిన గ్రహముల మాదిరిగా ప్రతి ఇండివిడ్యువల్ అంతరముగ గల అన్ని లెవెల్స్‌లో ఒక కేంద్రము ఆ కేంద్రము చుట్టూ దాని అంశలు ఉంటవి. ఒక ఇండివిడ్యువల్ కు ఈ ముఖ్యమైన లెవెల్స్ మనము ఉన్న విశ్వములో మొదలై విశ్వాతీత ఇండివిడ్యువల్ లెవెల్స్ వరకు కలవు. ఈ కోణములో మెరిడియన్ నేమ్స్‌ను పరిశీలన చేద్దాము. మాస్టరుగారి ప్రతి నామము ఒక ప్రత్యేక నామము. ఒక నామము ఒక విషయమును గురించి మాత్రమే వివరించును. ఒక నామమునకు ఇంకొక నామమునకు కొనసాగించు విధానము ఉండదు. పూర్తి విషయము కొరకు అన్నింటినీ విహంగ వీక్షణముగ చూడాలి.

1. **Vacant sun vacuum sudden of blaze**
   **Surrounding tropic meridian instrument mercury waves**

వేకెంట్ : వేకెంట్ అనేపదము మన యోగములో చాలా సందర్భము



లలో మనకు కనబడును.

దీనిని గురించి మాస్టరుగారు చెప్పిన

**Truth raised one point in none level**
**Nill less, None less, truth less - This becomes vacant.**
**This is first truth vacant (silence)**
**Thus formed vacant level.**

"వన్" అంటే ఆది యందు గల ఒకే ఒక్కస్థితి. అదే పరబ్రహ్మము. అది ఫుల్. దాని సంకల్పము ద్వారా అది తనలాంటి అనేక అస్థిత్వములను ఏర్పాటు చేయతలచినది. అందునిమిత్తం అది ఏర్పాటు చేసిన మెదటి స్థితి "వన్ పాయింట్" ఇక్కడ మనము గమనించవలసినది వన్ వేరు, వన్ పాయింట్ వేరు. వన్ పాయింట్ ఇండివిడ్యువల్ కు సంబంధించినది.

| | |
|---|---|
| **Truth raised one point in none level.** | 'వన్' అనే సత్య పదార్థము పరబ్రహ్మము ఒక్కటే ఉండి ఎవ్వరూ లేని('వన్') స్థితిలో "వన్ పాయింట్" ఉత్పన్న మయినది. |
| **Nill less, None less, truth less - This becomes vacant.** | అప్పుడు ఉండేటటువంటి వేకెంట్ ఎటువంటిదంటే అది 'నిల్'(ఎలాంటి స్థితి లేనటువంటిది, ఎవ్వరూ లేనటువంటిది, ఆఖరుకు 'ట్రూత్' (ఎలాంటి చైతన్యము) లేనటువంటిది. అలాంటి స్థితి 'వన్ పాయింట్' గా కూడా కాక ముందు 'వేకెంట్' గా అయింది. |
| **This is first truth vacant (silence)** | ఇది మొదటి అసలయిన సత్యమైన వేకెంట్ (ట్రూత్ వేకెంట్) |

ఈ “వేకెంట్” అనేది ప్రతి ఇండివిడ్యువల్‌కు మొదటి స్థితి. ఇది పరబ్రహ్మములో ఇండివిడ్యువల్ మొదలయిన స్థితి. పరబ్రహ్మముయొక్క సరాసరి ప్రమేయము దీనిద్వారానే జరుగును.

**meridian instrument mercury:** ప్రతి ఇండివిడ్యువల్ కు పరబ్రహ్మము ఆవరణలో వేకెంట్ విశ్వావరణలో “ఇన్‌స్ట్రుమెంట్” ఉండును. ఈ రెంటి మధ్య అనేక అస్థిత్వములు ఉండున. ఇన్‌స్ట్రుమెంట్ అనగా ఇండివిడ్యువల్ తనను బాగుచేసుకొనుటకు ఉపయోగ పడు పనిముట్టు. అదియే దేహము. అది విశ్వావరణలో ఉండును. ప్రతి మెరిడియన్ లెవెల్‌లో ఒక ఇన్‌స్ట్రుమెంట్ ఒక మెరిడియన్ ఉండును. ఈ మెరిడియన్ ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా తన తనమును గ్రహించుచూ (ప్యూర్ లవ్‌ప్రిన్సిపుల్ ద్వారా) ఆ గ్రహించిన తన తనమును తనలో ఇముడ్చుకొనును. ఈ విధానమును మెర్క్యూరీ అంటారు. మెరిడియన్ ఇన్‌స్ట్రుమెంట్ మెర్క్యురీఅనగా పైన చెప్పిన విధముగ ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా మెర్క్యూరీ అయిన మెరిడియన్ తన లెవెల్ లో అదే పవర్‌ఫుల్. అది తన వేకెంట్ అదేశానుసారము తన లెవెల్ లో ఏమైనా చేయగలదు.

ఇప్పుడు నామము అర్థమును పరిశీలిద్దాం.

నామార్థము: ఇన్‌స్ట్రుమెంట్ యొక్క వేకెంట్, ఇన్‌స్ట్రుంట్ యొక్క మెర్క్యూరీ అయిన మెరిడియన్, ఆలెవల్ లోని అకస్మాత్తుగా వచ్చిన సూర్యుని వాక్యూమ్ ప్రభావములను, సూర్యుని తేజస్సు ప్రభావములను, ఇన్‌స్ట్రుమెంట్ యొక్క మెరిడియన్ చట్టూరాగల సూర్యకాంతుల ద్వారా ఏర్పడిన వేడి ఆవరణల ప్రభావములను లేకుండా చేసి తరంగముల ద్వారా బయటకు నెట్టివేయుటకు, ఆ విధముగ ఆ ఆవరణను శుభ్ర పరచుటకు ఇచ్చిన నామము.

ఈపై నామము వలన ఈ విశ్వావరణలో గల ప్రతి ఇండివిడ్యువల్ లోని ప్రతి మెరిడియన్ లెవెల్ లోని సూర్య తేజస్సును, సూర్యుని వెలుగుల వలన ఏర్పడిన వేడి ప్రభావములను శుభ్ర పరచి తొలగించుటకొరకు ఇవ్వబడిన



నామము. అనగా వేడిమి వలన ఏర్పడిన జీవావరణను శుద్ధపరచటకు ఉపయోగ పడును.

**2. Make me god the gone sulphurs sideways sent**

**Salt surrounding halt something park sent.**

ఈ పై నామములో **sulphurs** అను పదము కలదు. దీనిని గురించి తెలుసుకొనవలయును.

సల్ఫర్ అనగా కాస్మిక్ బ్లేజింగ్ అని అర్థము.

**sulphur = sul + phur**
**= sool +fur**
**= self + fur**

సెల్ఫ్ కు పట్టిన పాచి. సెల్ఫ్ చుట్టూ ఉన్న అన్యపదార్థము. ఆ అన్య పదార్థముతో సెల్ఫ్ పొందిన అనుసంధానమువలన ఏర్పడినవెలుగుల కిరణములు. కిరణముల ప్రకాశము. ఆ బ్లేజింగ్ ను సల్ఫర్ అంటారు.

ది గాన్ సల్ఫర్స్ సైడ్‌వేస్ = అనగా సెల్ఫ్ చుట్టూ ఏర్పడి సల్ఫర్స్ ను ప్రక్కలకు నెట్టివేసి, సల్ఫర్స్‌ను లేకుండా చేసి

మేక్ మి గాడ్ = ఆ “మి” అనే అస్థిత్వమునకు దైవత్వమును కలిగించి అనగా ఒక అదృశ్య అస్థిత్వమును కలుగజేసి

సెంట్ = క్రిందికి (తన తరువాతి స్థితికి) పంపబడినది.

పైనామములో మొదటి భాగమునకు అర్థము : సెల్ఫ్ చుట్టూ ఏర్పడి సల్ఫర్స్ ను ప్రక్కలకు నెట్టివేసి, సల్ఫర్స్‌ను లేకుండా చేసి, ఆ “మి” అనే అస్థిత్వమునకు దైవత్వమును కలిగించి అనగా ఒక అదృశ్య అస్థిత్వమును కలుగజేసి, క్రిందికి (తన తరువాతి స్థితికి) ఒక మెరిడియన్ స్థాయిగా పంపబడినది.

ఈ నామమువలన మనకు అర్థమగునది ఏమనగా “మి” అనేది దైవత్వము కంటే ఉన్నత స్థితి అనియు, “మి” అనేది కాస్మిక్ ఆవరణలోనే ఉన్నదనియు తెలియుచున్నది.

పైనామములో మొదటి భాగమునకు అర్థము : మన సిస్టమ్ లో గల అనేక అంశలలో "మి" అనే అంశ "ఉయ్" అనే అంశ ద్వారా ఏర్పడినది. ఈ "మి" చుట్టూ పైన చెప్పిన సల్ఫర్స్ కలవు. దాని చుట్టూ అనేక ఇతర మాంగ్ కలదు. ఆ మాంగ్ లో ఏర్పడిన కెమికల్ ఛేంజ్ వలన "మి" చుట్టూ సాల్ట్ ఏర్పడి అక్కడ పార్క్ చేయబడినది. అనగా అక్కడ "మి" చుట్టూ సాల్ట్ ఏర్పడి ఉన్నవి. ఆ విధంగా పార్క్ చేయబడిన సాల్ట్ తో కూడి ఉన్న అస్థిత్వమును దైవత్వము గల అస్థిత్వమునకు క్రింది స్థాయిగా ఏర్పరచి క్రిందికి ఒక మెరిడియన్ స్థాయిగా పంపబడినది.

3. **Bigins the made-in budding the sent**

**Vacant the working vacuum the sent**

**the sent** : క్రిందికి పంపబడినటువంటిది

**Bigins** = బిగిన్ అనేది ఇండివిడ్యువల్ యొక్క మొదటి స్థితి (ఇండివిడ్యువల్ కే మొదలు ఉంటుంది. పరబ్రహ్మమునకు ఆది అంతము లేదు.)

**the made-in budding =** తన లోపలనుండి తను మొలకెత్తు విధానము

**Vacant the = the vacant** = ఇండివిడ్యువల్ యొక్క వేకెంట్ స్థితి

**the working vacuum** = పని చేసే టటువంటి వాక్యూమ్

ఈ నామము అర్థము: బిగిన్ అనేది ఇండివిడ్యువల్ యొక్క మొదటి స్థితి (ఇండివిడ్యువల్ కే మొదలు ఉంటుంది. పరబ్రహ్మమునకు ఆది అంతము లేదు.)తన లోపలనుండి తను మొలకెత్తు విధానమును తనక్రిది స్థాయిలకు పంపినది. ఇండివిడ్యువల్ యొక్క వేకెంట్ స్థితి పని చేసే టటువంటి వాక్యూమ్ను అనగా పరబ్రహ్మమునుండి స్పందనలను గ్రహించి పని చేయగల స్థితి గల వాక్యూమ్ను తన క్రింది స్థాయిలకు పంపినది.

ఈ నామము వలన మనకు తెలియునది ఏమనగా మన సిస్టమ్ లో గల క్రియా విధానమునకు, మన సిస్టమ్ డెవలప్ అగుటకు ముఖ్య కారణము మన



సిస్టమ్ లో గల వ్యాక్యూమ్ అనే స్థితి. అది మన సిస్టమ్ లోని వేకెంట్ అనే ఆది స్థితి దారా ఏర్పడినది.

మనము ఈ నామమును చేయునప్పుడు మనకు జరుగు క్రియా విధానము మన సిస్టమ్ లోని ఆది నుండి వచ్చుచున్నది అని గ్రహించవలయును. ఆది నుండి ప్రాణ ప్రవాహము వచ్చినప్పుడు అది ఆది నుండి స్థూలము వరకు గల అన్ని లెవెల్స్ను ప్రక్షాళన చేయుచూ వచ్చును. మెరిడియన్ నామముల వలన జరుగు వర్కింగ్ చాల ప్రత్యేకముగ ఉండును. ఈ విషయమును సూక్ష్మ గ్రాహ్యులు గమనించ గలరు.

4. **Little the boils reveals the sent**

**Ordinary boils activity sent.**

**boils** = బాయిల్ అంటే కురుపు. ఒక శరీరములో గల వ్యర్థ పదార్థములను బయటకు నెట్టివేయుటకు ఒక కురుపుగా ఉపరితల భాగము లయిన చర్మము పై ఏర్పడుట మనకందరికి తెలిసిన విషయమే. ఆ కురుపు ను ఆధారము చేసుకొని శరీరములో గల చెడ్డపదార్థమును బయటకు నెట్టివేసి శరీరమును శుభ్రపరచును. అదే విధముగ ప్రతి ఇండివిడ్యువల్ తనలోని తన ఉన్నతికి ఆటంకపరచు తనకు అక్కరలేని పదార్థములను ఒక చిన్న యూనిట్ గా చేసి తన క్రింది లెవెల్ కు పంపును. ఆ విధముగ పంపబడ్డ ఆ యూనిట్కు తను ఎక్కడినండి వచ్చినదో దాని గురించి తనకు చాల స్వల్పముగ మాత్రమే తెలియును.

**Little the boils reveals the sent** అంటే ఇదే. ఒక హయ్యర్ తననుండి విశ్వమునకు ఒక బాయిల్ గ ఒక చిన్న యూనిట్ ను పంపును. అది తన హయ్యర్ లో నిలిచి ఉన్న కొంత వ్యర్థ పదార్థము మాత్రమే

**the sent** : క్రిందికి పంపబడినటువంటిది. ఇది ఒక బాయిల్ ఇది తన మూలము గురించి చాల స్వల్పముగ మాత్రము తెలియజేయగలదు.

**Ordinary boils activity sent. :** సాధారణముగ పంపబడ్డ ఇలాంటి బాయిల్స్కు యాక్టివిటీ (చురుకుదనము)ను దానితోపాటు పంపబడుతుంది. అనగా అది, ఆ బాయిల్, ఆ జన్మనెత్తిన రూపము తన జీవిత కాలమును గడుపుటకు అవసరమైన చురుకుదనము దానిని పంపబడ్డ దాని ద్వారా లభ్యమగును.

5. **Highest fundamental works form of sent**

**Direct instrument develop the sent**

ఈ నామము గురించి ఇదివరకే వివరణ ఇవ్వబడినది.

**6. Nills the specific negative sent**

**None's the boils not grade sent.**

ఒక ఇండివిడ్యువల్ మొదటి స్థితి వేకెంట్ అనిన్నీ అది నిల్, నన్, ట్రూత్ అనేవి లేనటువంటిది, దానిని వేకెంట్ అని చెప్పుట జరిగినది. అనగా నిల్, నన్ అనేవిఒక ఇండివిడ్యువల్ కు వేకెంట్ తర్వాత ఏర్పడునవి అని తెలియుచున్నది.

**specific negative** =అనగా ఇండివిడ్యువల్ స్పెసిఫిక్ కు మూలము అయిన పరబ్రహ్మము అనిఅర్థము (నెగెటివ్ = మూలము)

**Nills the specific negative sent** = వేకెంట్ లెవెల్ కు ఒక కవర్‌గా లేక ఒక కోటింగ్ గా "ది నిల్స్" ను పరబ్రహ్మము నుండి పంపబడినది.

**not grade** ఆనగా ఒక రూప స్థితికి కారణమైన 'సెమీ' గ్రేడ్ ఉద్భవ స్థానము. అనగా ఒక 'సున్న' స్థితి.ఈ సున్న రెండు సెమీలు అనగా రెండు అర్థ సున్నలుగా అయినది. సున్న గాని, అర్థ సున్న గానీ వన్ పాయింట్ యొక్క అనేక అవస్థలలోనివే. ఈ అర్థ సున్న ఏడు లెవెల్స్‌గా విభజనకు లోనయినది. ఆ ఏడు లెవెల్స్ కూడా వన్ పాయింట్ అవస్థలే. ఈ నాట్ అనేఅవస్థ, అనగా సున్న, అనగా కేంద్రమున బిందు స్థితి, దాని చుట్టూ ఖాళీ, ఆ ఖాళీకి ఒక అంచు ఉన్న స్థితి.

**None's the boils not grade sent** : ఒక రూప స్థితిని బాయిల్ అని ఇంతకు ముందు తలుసుకున్నాము. ఆ రూపము ఏర్పడుటకు అవసరమయిన 'నన్స్ లెవెల్' ను 'నాట్'గ్రేడ్ పంపినది. అనగా ప్రతి రూపమునకు ఒక వేకెంట్ లెవెల్, ఒక 'నిల్'లెవెల్, ఒక 'నన్' లెవెల్ ఉంటవనిన్నూ, వాటిలో వేకెంట్ లెవెల్, 'నాట్' లెవెల్ లను పరబ్రహ్మమ్ ఏర్పాటు చేయుననియు, నన్ లెవెల్ ను నాట్ గ్రేడ్ ఏర్పాటు చేయుననియు అర్థమగుచున్నది. అనగా ఒక రూప స్థితికి వేకెంట్, నిల్ లెవెల్స్ ద్వారా పరబ్రహ్మము, నన్ లెవెల్ ద్వారా నాట్ గ్రేడ్ ఆధారములై పనిచేయుచున్నవి.

మిగతా ... రాబోవు సంచికలో



**List of life members joined in 2012 & 2013**

1.G.S.Chakravarthi, LM 2023
C/O K.V.ChalapathiRao,
16-6-7,Paparaju Tota,
Near Saibaba temple, Chirala.

2. Konda Koteswararao, L.M.2023
Dhanvanthari Medicals,
Phanidem, Sattenepalli.

3.Singara Janardhanarao, L.M.2023
Railway station Road,
Cement Business, Sattenapalli.

4. G.Basavaraju, Vysya bank,
LM 2023C/O Raghavarao,
H.No: 1-26, Plot No:18,New City colony.
New Boinpalli,Secunderabad.

5. Name not given by Sri.Ramamohan rao GNT

6. N.V.RamaKrishna,
1-A, Vijaya Apartments,
Anandabagh,
Malkagigiri,Hyderabd-

7. D.Hymavathi W/o D.S.Prasad LM 2023

8. C.S.Chakravarthi, Advocate, LM2023
H.No:16-11-16/T/4,
Master's Nilayam,
West Prashanth Nagar,
Moosarambagh, Hyderabad-500036

9. K.Murali Krishna, LM2023
204, Gomathi enclaveMain road,
Mothi Nagar,Hyderabad-18

10. Ch.Radhika, LM2015

409, Srinilaya enclave
Ameerpet Cross roads,
Hyderabad-500073
11. B.Premalatha LM2015
S-2, Lacreative hights,
Road No:12,Banzara Hills,
Hyderabad-500034
12. Sri RamaKrishna Homeo consultancy, LM -2023
Near Nayar Hotel center,
D.No:5060-2/17,
4/2 Asoaknagar,Guntur-522007
14. Bangaru Laxmanachari Sattenapalli
15. Olati. Sivaiah Sattenapalli
16. Veturi.Viveka Vardhan, L.M. S.No.4 -
2020Flat-203, B-Block,
Green Terrace Apartments,
White field, Kondapur,
Kothaguda post,
Hyderabad-500084
17. V.Narasimharao, Siddhanthi. L.M. 2023
S/O Bhushaiah
Back side of Panduranga swami Gudi
Amaravathi,Guntur District.
18. M.Ratnakara Rao, B.Sc,FCA (C.A) LM-2023Ratnakara
Associates, D.No: 1-8-702/33rd floor,flat 302B,Creative plaza,
Besides Andhra Bank,Sankar Mutt road,
Nallakunta,Hyderabad-500044.
19. P.Narasimharao,
C/o P.V.Ramanaiah,
D.No:11-945094/1-1,
Opp. To Santhinivasam Apartment,



Extention 1st house Vidyanagar
near Najja Venkata Nagar,Guntur-522034
20. K.Ratnakar, L.M.2015
H.No: 16-17-101,
Satyannarayana swami vari Gudi Veedhi,
Patha Guntur ,Guntur.
Guntur District.
21. G.C.H.Prasad. L.M. 2023
Hanuma sai Electronics,
Haranathbaba temple back side,
Zinna Tower,Guntur-522001
22. Y.N.S. Choudary, L.M. 2024
9441452977
I floor, plot No.5,Revenue board colony,
Dilsukhnagar ,Hyderabad
23. K.V.Krishnareddy, L.M.2024
2S, college park,ASCI Staff quarters,
Road No:3,Banjara HillsHyderabad - 500034
24. P.Hanumantharao, L.M.2023
9640473779N.F.Z.P.Highschool (Boys)
Duggirala Post.Duggirala Mandalam
25. A.Ramasarma, L.M.2023
Narasaraopet
26. K.Sudhakara rao, L.M. 2023
cell:9849382379
Reki home, D.No:32-40/2-7,
Karmika nagar, Road No:1,
MachavaramVijayawada -4
27. V.Ganesh Babu L.M 2023
9885331652
215-Krishi gardens,

Opp. To P.S. Begumpet
Secunderabad – 500003
28. K.Subbareddy L.M.2023
BSNL25/587,Besides Sriram Chits,
Srinivasa Nagar,
Nandyala-518501
29. V.Balakishan L.M.2023
S/o V.N.Achari
Hyderabad
30. A.Vijayababu, L.M.2023
Power grid 400KV substation
Post bag No:2Ghatakesar-RRdistrict
31. SRI. M. RAMA KRISHAN L.M.2023
DNO. 7-972(2),BEHIND SATYA SAI MANDIR,
2ND LINE, Z.P COLONY, ONGOLE-TOWN
ONGOLE
PRAKASAM-D.T -523002
32. A.V.Prasadarao L.M.2023
Narasaraopet
33. G.D.P.R.G.Reddy, L.M.2023
T-II/20/363, S.G.Puram port quarters, S.G.Puram,
Visakhapatnam-A.P. pin-530024
34. V.S.Gopalakrishna –(792) L.M.2023
Cell: 09963495243.
27/616A(Old), 27-2-907(New),
A.C.Nagar, Nellore – 524002, A.P.
35. K.Durgarao Guntur L.M. 2024 (Guntur Ramamohanrao
36. P.V.N.R.N. Pavan Kumar, L.M.2023
Income tax and sales tax practitioner
5th lane, LIC colony,Near GOVT. I.T.I. Collage,
Vijayawada - 520008



37. T.Narayana L.M. 2023
Dhulipudi – 522258,Nagaram Mandalam,
Guntur District.
38. Utukuri chenna Laxmi L.M. 20123
Dhulipala, Sattenapalli Mandalam
39. Pigili. Suseela L.M.2023
w/o Krishnarao
Muvvavari palem
Gonugunta (Post)Cheemakirthi Mandalam
Prakasam District
40 V.V.Ramakrishna, L.M.2023,
cellNo:8125125718
S/o chenchaiah,
D.No.4-17, Mandiram Bazar,
Santhanuthalapadu-523225
41. B.Veeranarayana, L.M. 2023
S.No.7 - 2018
08645-233344
8-131/A 2, Ramamandir street
Mangalagiri-522503
42. Swapna(Laxmi prasanna) L.M. 2023-
9885498283.
C/o P.Naveen KumarChandramukhi jewellersshop.no-
8-59, Goutam nagar, Road.no-1Right side of Sairam
Hospital ,second lane,Konark theater road
Dilsukhnager, Hyderabad - 500060.
43. A.Srinivasarao, L.M. 2023
9849407977, Advacate,
H.No:1-7-64&65,V.B.K.Residency,
Trunk road, Khammam - 507003

# FIRST ORIGIN

## under Master's view

. . . . గతసంచిక తరువాయి

ఈ తృప్తి గా ఉన్న స్థితి అయిన పరబ్రహ్మ స్థితి నుండి (బ్రహ్మ అనగా సృష్టి చేయబడి, సృష్టి కొనసాగుచున్న స్థితి, పరబ్రహ్మము అనగా ఈ సృష్టికి పరముగానున్నటువంటిది, సృష్టికి అతీతముగ నున్నటువంటిది) ని 'తృప్తి అన్‌లిమిటెడ్ ఎవ్వర్' **(The un-limited 'Thripthi ever')** గా మాస్టరుగారు చెప్పిరి.

**The un-limited 'Thripthi ever' got an idea of making limited states as 'Tripthi limited' as ever "without want, no vyapakam, in no obstacle state". All such limits will be in no want state but will work directly according to the hiny of parabrahmam.**

ఈ ఎల్లలు లేని 'అనంత తృప్తి ఎవ్వర్'**(The un-limited 'Thripthi ever' )** ఈ నిత్యమైన అనంత తృప్తికి తన లాంటి "లిమిటెడ్ తృప్తి ఎవ్వర్" లను అనగా అంచులు (లేక ఎల్లలు) గల తృప్తి స్థానములను ఉత్పత్తి చేయవలయునని ఒక ఆలోచన ఏర్పడినది. అందువలననే ఆ తరువాతనే అది ప్రొలాంగ్ అయినది. "లిమిటెడ్ తృప్తి ఎవ్వర్" లు అనగా జీవులు గాని, జీవన్ముక్తులు గానీ కాదు. అవి అపరిపక్వ అపరిపూర్ణ నిత్యనివాస సత్యలోక అస్థిత్వములు. పరబ్రహ్మము ఈ మొదటి ఆలోచనతో ఎలాంటి కోరికా, ఎలాంటి వ్యాప్తి, ఎలాంటి అడ్డూ లేని కొన్ని లిమిట్ లు లేక ఆవరణలు ఏర్పరచవలసి ఉన్నది.. ఈ లిమిట్స్ ను ఏ విధముగ ప్రేరేపించిన ఆ విధముగ అవి ప్రవర్తించ గలిగి ఉండును. ఈ ఆవరణలు పరబ్రహ్మచేత ఏర్పరచ బడినవి. పరబ్రహ్మచేతనే సరాసరి నడుపబడును. అవి సరాసరి ఎలాంటి మధ్యవర్తిత్వము లేకుండా పరబ్రహ్మ చేతనే సరాసరి నడుపబడును.

పరబ్రహ్మము యొక్క ఈ విధమయిన ఆలోచనయే సృష్టికి మూలము.



ఈ విషయమునే మాస్టర్ సి.వి.వి. గారు ఇంకొకచోట "ది కాజ్ ఆఫ్ క్రియేషన్ ఈజ్ నాట్ ఇన్ కాస్మాస్" అని అన్నారు. అనగా ఇక్కడ మనకు అర్ధమగుచున్నది కూడా ఈ సృష్టికి మూలము నిత్యనివాస సత్యలోకములోనే అనగా పరబ్రహ్మ ఆవరణలోనే ఉన్నది. అది కాస్మాస్ లో లేదు. అదే విధముగ మానవుని మూలము కూడా మానవుని రాశీచక్ర అంతర్భాగముగ లేదు. ఈ విషయమును మెరిడియన్ అనే ఆర్టికల్ లో వివరించుట జరిగినది.

మాస్టరుగారి మాటలలో తృప్తి స్థానములో మెదలు పెట్టిన ఒక క్రియా విధానము అపరిపక్వ అస్థిత్వములు కలిగి ఎప్పటికప్పుడు "so far as good". (ఇవి ఇప్పటికి మంచివి) అనే విధముగ ప్రాతినిధ్యము వహించుచున్నవి. అంతేగానీ కోట్ల సంవత్సరముల పర్యంతము ఎన్ని మౌల్డింగ్స్‌ను పొందినను ప్రతి మానవుని మూలము పరబ్రహ్మము ఆవరణలో అపరిపక్వ స్థితిలోనే ఉన్నది. జన్మపరంపర ద్వారా మానవుని మూలములు పక్వపరచబడుచున్నవి కానీ చివరి ఘట్టమునకు చేరలేక పోవుచున్నవి. ఈ విషయము మనకు అర్ధమైన మనము ప్రతి జన్మలో ఏవిధముగ నడచుకున్న మన మూలములు ప్రక్షాళన అగునో ఆవిధముగ నడచుకొనుదుము. ఎప్పటికప్పుడు ప్రతిజన్మయందు మానవుని మూలములోని అపరిపక్వ ద్రవ్యరాశి ఘనీభవించి మానవుని జన్మకారణమైన కుండలిని రూపుదిద్దుకొనును. అందువలన ఎప్పటికప్పుడు పరబ్రహ్మఆవరణలో గల మానవ మూలములు అప్పటికి అవి మంచివిగ పరిగణింపబడును. అప్పటికవి మంచివిఅనే స్థితులనుండి మరల మరల మలచబడుటకు ఒక అంతమును తేవలయునని మాస్టరుగారి యోగము వచ్చినది.

తృప్తిగానున్న పరబ్రహ్మ ఆవరణలో ఆయన సంకల్పానుసారము ఏర్పడిన యాక్టివిటీ (క్రియాశీలకత్వము)ను సింబాలిక్‌గా చూపిన బాగుగా అర్ధమగును. ఈ విషయమును ఒక ట్యూబ్ గా మాస్టరుగారు చూపిరి.

ప్రక్క పేజీలో చూపబడిన ఫిగర్ లో ఒక తృప్తి స్థానము గురించి చూపబడినది. అనగా తృప్తి అనే పరబ్రహ్మ ఆవరణలో ఆయన యాక్టివిటీ ఒక పాయింట్ వద్ద పని చేసిన అది ఏ విధముగ వ్యక్త స్థితికి వచ్చునో ముమ్మందు మనము తెలుసుకొనగలము.

తృప్తి ఎవ్వర్ - సృష్టికి కారణము




తృప్తి ఎవ్వర్ - సృష్టికి కారణము

ఎల్లప్పుడూ వెనుకకు పోవు ప్రయత్నము చేయు "వన్ పాయింట్"
తృప్తి స్థాన గతి

**Figure of ever receding limit of 'One point' "Thripi point" program**



ఆ ట్యూబ్ పరబ్రహ్మము ఆవరణలో అన్‌మానిఫెస్టెడ్ ఫీల్డ్‌లో ఉన్నది. దాని చుట్టూరా తృప్తి ఫీల్డ్ ఉన్నది. ఆ ఫీల్డ్‌లో గల ట్యూబ్ నందు సృష్టి జరుగ వలసి ఉన్నది. ఇలా సృష్టి జరుగవలసిన ట్యూబ్‌లు అనేకము కలవు. పరబ్రహ్మప్రమేయ క్రియాశీలకత్వము పనిచేయుట వలన ఆ ట్యూబ్ ఏర్పడినది.ఆ ట్యూబ్ లో ఏర్పడిన క్రియాశీలకత్వము స్వయం సమృద్ధ స్తితి కలిగి ఉన్నది. పరబ్రహ్మ సంకల్పప్రకారము జరుగ వలసిన కార్యక్రమమునకు అవసరమైన సామర్ధ్యమును ఆ యాక్టివిటీ ద్వారా ప్రవేశపెట్టబడినది. అది ఆ యాక్టివిటీ ఇంతవరకు వ్యక్తముకాని చోట ఒక ట్యూబ్‌గా వ్యక్తపడుట మొదలు పెట్టినది. నిత్యముగ స్పష్టముగ నిర్మలముగ వ్యక్తపడుటకు అవసరమైన ప్రోగ్రామ్ (నిర్వహణ విధానము)ను పరబ్రహ్మము హింట్ లెవెల్స్ ద్వారా సరాసరి ఆ ట్యూబ్ లోని గ్రాహ్యస్థితికి (వన్ పాయింట్)అందించుట జరుగును.

తృప్తి స్థానములోని ప్రతి బిందువు జ్ఞాన బిందువే. పరబ్రహ్మము తనలో అనేక బిందువులను తనలాంటి పూర్ణత్వ లిమిట్‌లుగ చేయతలచినందున ఆ ప్రత్నములో గల ప్రతి బిందు స్థితిని తన ప్రమేయముతో అక్ష్యస్థితికి చేర్చుట జరుగును. అందువలన ఈ కార్యక్రమమునకు ఆరిజిన్ లేక ఆది పురుషుడు.

ఆది పురుషుడైన పరబ్రహ్మమునకు ఎలాంటి మౌల్డింగ్స్ కాని మార్పులు కాని అవసరము లేదు. ఆయన పరిపూర్ణుడు. మరల జీవులు ఆయనలో కలిసి పోవుట వలన ఈ సృష్టికి అర్ధమే లేదు. ఈ సృష్టి లీలా మాత్రముగ జరుగుటలేదు. ఒక నిర్ధిష్ట లక్ష్యముతోనే జరుగుచున్నది. ఆయన అనంతుడు. అనంత కాలమునుండి ఉన్నవాడు. వానిని గురించి తెలుసుకొను వీలు కాని శక్తి సామర్ధ్యములు కానీ ఆయన సృష్టి చేసిన వాటికి లేదు. ఎందువలనంటే ఏవీ కూడా తన సొంత ఆవరణను తొలచుకొని పరబ్రహ్మస్థితిని చేరు స్థితి లేదు.

ఆయన సృష్టి చేసిన వాటికే పరిణామము అవసరము. ఆయన సృష్టి చేయ మొదలు పెట్టిన ప్రతి బిందువునకు మౌల్డింగులు అవసరము. అవసరమైన మౌల్డింగులను ఆయనే ఇచ్చును. మాస్టరుగారు చెప్పిన 'బిగిన్' అనేటటువంటిది పరబ్రహ్మమునకు సంబంధించినది కాదు. అది ఒక ఇండివిడ్యువల్ యొక్క మొదలు మాత్రమే.

పరబ్రహ్మమునకు సములుగానీ, అంతకంటే ఘనులుకానీ, అంతటి వారు గానీ లేరు. ఆయన ఇంక ఎవరి తరువాత వాడు కాడు. ఆయనే ఉన్నది. ఆయన ఒక ప్యూర్ స్పెసిఫిక్. ఆయన లేక అది తనలోగల విషయములను బయటికి తెలియచేయదు. అది నిర్మలమైన లైఫ్ యాక్టివిటీ. కానీ ఎలాంటి యాక్టివిటీ లేకుండా అలానే ఎప్పటినుండో ఆవిధముగ ఊరు పేరు లేకుండా ఆవిధముగ ఉన్నది. ఆయన తనలాంటివారిని తయారు చేయతలచుటచే ఏర్పడబోవు వారు కూడా ఆయనతో సములు కారు. ఆయన అనంతుడు. ఆయన హద్దులు లేనివాడు. తయారు కాబోవువారు ఒక నిర్ణీత హద్దులతో ఉండెడివారే. వారు ఆయనను చొచ్చుకొని ఆవలకు పోలేరు. ఆవల అనేదే లేదు. కానీ ఆయన అందరినీ చొచ్చుకొని పోగలరు. అందువలననే ఆయన అంతర్యామి. అలాంటివారు ఇప్పుడు ఈ యోగము ద్వారా తయారగుట జరుగును. అందువలన వారిని “వన్” అనిరి.

“వన్” అనేది పరబ్రహ్మమును సూచించును. “వన్ పాయింట్” అనేది పరబ్రహ్మము కాదు. పరబ్రహ్మములో ఒక బిందు స్థితి. ఈ బిందువు అనేక మౌల్డింగ్స్‌ను పొందవలసి ఉన్నది. ఈ బిందువు తయారు కావలసి ఉన్నది. పరబ్రహ్మములో ఒక బిందువు తయారు కావలయునన్న అది సృష్టి ద్వారా మలచబడవలయును. అందువలననే బిందువు అనేది సృష్టిలో లేదు అని అనుట మాస్టరుగారి లిటరేచర్‌లో కనబడుట జరుగును. ఈ విషయములను బిందువు గురించి వ్రాసిన వ్యాసములో వివరించుట జరిగినది.

బిందువును గురించి మనకు రెండు నామములు కలవు.

**1. “గుడ్ డోమ్ టర్నౌట్ ఇంప్రూవ్డ్ యాడ్ అప్”**

**2. “దిస్ ఈజ్ హౌ పాయింట్ బిల్డింగ్”**

రెండునామములలో మొదటిది గుడ్ డోమ్ అనే ఈ సృష్టి క్రమములో సృష్టి ఎప్పటికప్పుడు తనలో తను తీసుకువచ్చు మార్పులతో (టర్నౌట్) బయటకు నెట్టివేయు ప్రయత్నము చేయును. అనగా మార్పు చెందుట అనే విధానమును తనలో ఒక ప్రణాళికగా అమలు జరుపుచున్నది. అనగా ఈ గుడ్ డోమ్ అనే



సృష్టిలో ఉన్న పాలనా విధమైన కార్యక్రమము మొత్తము జీవులను బాగు పరచుటకు, అవి ఏఉద్దేశ్యముతో అయితే ఈ సృష్టిలోనికి వచ్చినవో ఆ లక్ష్యము కొరకు వాటిని బాగు పరచి ఆ బాగుపరచినదానిని దాని మూలమునకు కలుపుట జరుగును అని మొదటి నామము చెప్పుచున్నది. అందువలన ప్రతి జీవి కర్మచేయవలసినదియే, దాని ఫలితమును తాను పొందవలసినదియే. తాను చేయు ప్రతి కర్మ తన ఉన్నతి కొరకే చేయబడుచున్నది అనే అభిప్రాయము ఉండవలయును. ప్రతి కర్మయొక్క ఫలితము మన మంచి కొరకే. ప్రతి కర్మ మనకు అవసరమైనవే. అంతే కాని చెడు కర్మలు మంచి కర్మలు అని ఉండవు. శ్రీకృష్ణుడు చెప్పినట్లుగ ఫలితముపై ఆసక్తి లేకుండా కర్మలను చేయుట ఒక మంచి విధానమైతే, “ప్రతి కర్మ ఫలితము అది చెడ్డ కర్మ అయినను, మంచి కర్మ అయినను అది తనకు అవసరమైనదే” అనే దృష్టి తో కర్మలను చేయుట ఇంకా ఉత్తమమయినది.

ఇక రెండవ నామమునకు వచ్చిన

**“దిస్ ఈజ్ హౌ పాయింట్ బిల్డింగ్”**

ఈ విశ్వము ఈ సృష్టి లో ప్రతి జీవి ఒక జన్మను తీసుకొని మౌల్డింగ్స్ పొందును. ఆజన్మలో తనలో తనతో తెచ్చుకున్న అపరిపక్వ స్థితులను పక్వ పరచుకొనుటకు అనేక అనుభవములను పొందుట జరుగును. అనుభవములు తాత్కాలికములు అని అనుకొనుట కంటే అవి అప్పటికి అవసరమైనవి అని ప్రేమతో అనుభవమును అనుభవించవలయును. ఆవిధముగ పొందిన అనభవ ఫలితములు ఒక ఉన్నతిని ఇచ్చును. ఈ విధమైన ఉన్నతి జీవి యొక్క మూలము అయిన వన్ పాయింట్ ను నిర్మాణము చేయుటకు ఉపకరించును అనే ఆలోచనతో జీవితమును గడుపుట శ్రీకృష్ణుని కర్మ సిద్ధాంతము కంటే గొప్ప సిద్ధాంతము.

ఈ విధముగ మౌల్డింగ్స్ పొందిన జీవిని జీవ మూలము అయిన తన తనమును ఈ విశ్వము తన నుండి బయటకు నెట్టివేయును. ఇక మౌల్డింగ్స్ అవసరము లేని స్థితిలో ఈ విశ్వము ఆ జీవిని తన నుండి బయటకు నెట్టివేయును. అనగా ఒక జీవి యొక్క పాయింట్ ఫార్మేషన్ అయిన తరువాత ఆ జీవము ఇక ఈ విశ్వములో ఉండనవసరము లేదు. అప్పుడు అది ఈ విశ్వాతీత స్థితికి చేరును.

ఈ జీవితము ఎందుకు అనేదానికి మాస్టరుగారి యోగము ఒక సమాధానమును చెప్పట జరిగినది.

పైన చూపిన బొమ్మలోని ట్యూబ్ లో

1. లైఫ్ యాక్టివిటీ మొదలు పాయింట్ అనియు,

2. సెల్ఫ్ రిఫ్లెక్షన్ పాయింట్ అనియు చూపుట జరిగినది. మొదటిది దాని అర్థము అందులోనే ఉన్నది. పరబ్రహ్మము యొక్క లైఫ్ యాక్టివిటీ మంలయినతరువాత ఒక ట్యూబ్‌లో పైభాగమున మొదలు గా కనబడుచున్నది. ఈ మొదలుగా కనబడు చోట (పరబ్రహ్మములక్ష్య) గల స్థానము అప్పటి వరకు తృప్తి గా నున్నది. ఎప్పుడయితే లైఫ్ యాక్టివిటీ అక్కడ మొదలయినదో అప్పుడు అది తనకు గల తృప్తిని కోల్పోయినది. చలనము మొదలయినది. ఆ చలనము నకు పరబ్రహ్మ ఆవరణలో అడ్డు లేదు. దానికి వ్యక్త స్థితి లేదు అందువలన దానిని అన్‌మానిఫెస్టెడ్ అనుట జరిగినది. అది ఒక జ్ఞాన స్థితి. అది సత్యము నుండి సత్యముగ బయలుదేరినది. అక్కడ తన చలనమునకు అడ్డు లేనందున కొంత వరకు ప్రొలాంగ్ అయి అనగా తన చలనమును కొనసాగించుచూ ఒక కొనసాగించు స్థాయిలో తను ఎవరు? తను ఎందుకు తనచలనమును కొనసాగించు చున్నాను? అనే ఆలోచన వచ్చి తనను తాను తెలుసుకొనుటకు ప్రయత్నించినది. ఆ ప్రయత్నములో తన ఆసక్తిని వెనుకకు మళ్ళించినది. ఆ ఆసక్తిని వెనుకకు మళ్ళించిన స్థానమునుండి ఈ విధముగ వెనుకకు పోవు ప్రయత్నము చేయుట జరిగినది. ఈ విధముగ ఆ వన్ పాయింట్ వెనుకకు మళ్ళిన స్థానమును "రిఫ్లెక్షన్ పాయింట్" అని మొదలును "రిఫరెన్స్ పాయింట్" అని అంటారు. అది తన నిజ స్థానమునకు చేరిన తరువాతనే తనకు జరిగిన మార్పు గురించి అది గ్రహించ గలదు. అప్పుడు మాత్రమే దానికి మరల తృప్తి కలుగును. ఇంక ఎలాంటి ప్రక్రియలవలన దానికి తృప్తి కలుగదు. అందువలన ఈ సృష్టి దేనికా అనిన మాస్టరుగారు తృప్తి కొరకు అని సమాధానము చెప్పుదురు. అందువలన పరబ్రహ్మము తలపెట్టిన లక్ష్యము అయిన తనలాంటి అస్థిత్వములను తయారు చేయవలయుననెడి క్రియ 'రిఫ్లెక్షన్ పాయింట్' 'రిఫరెన్స్ పాయింట్' కుచేరినప్పుడే పూర్తి యగును. అంత వరకు దానికి విశ్రాంతి, తృప్తి ఉండవు.

కనుక అస్థిత్వము 'బిగిన్' అయి 'మోషన్' (చలనము) కలిగి 'ట్రూత్' (సత్య) అయి నిలబడినది. అది ఒక ఇండివిడ్యువల్ కు మూలము.

తరువాయి .... రాబోవు సంచికలో



## పులిసిన అసూయ ద్వేషములు

ప్రభో మాలో 'అసూయ ద్వేషములు ఉద్భవించి నిలువ ఉండి పులిసి ఉబ్బి మమ్ములను నాశనము చేయు విధానమునుండి మమ్ములను కాపాడి మేము సమాజమునకు నిస్వార్థముగ సేవచేయునట్టి జీవితమును మాకు ప్రసాదించవలసినది.

నా సిస్టమ్ కు పనిముట్టు అయిన స్థూల సూక్ష్మ మానసిక ఆవరణలయందు నాకు తెలియకుండా ప్రవేశించిన అసూయ ద్వేషములు నిల్వ ఉండినచో అవి క్రుళ్ళిపోయి నా సిస్టమ్‌ను మొత్తమును నాశనముచేయు స్థితికి చేర్చును. అందువలన ద్వేషమును సమ్మతించుట దైవీయ ఉన్నతికి అవరోధము. దానిని మరల మరల ప్రకోపింపకుండునట్లు చూడవలయును.

ఈ ద్వేషము అపకారబుద్ధిని ప్రేరేపించును. ఇది మన ఉన్నతికి ముఖ్య శత్రువు. దీనికి ఇతరులకు హానితలపెట్టు స్వభావము ఉన్నది. ఈ స్వభావముతో ఇతరులకు హాని చేసి తను సంతోషించును. ఇతరులకు హాని కలిగించి దానివలన తాను లాభమును పొందవలయుననెడి ధ్యాసలో దానివలన తనకు జరుగు అపకారమును గమనించలేదు. తనకుగల స్వధర్మమునకు దూరమగును.

మనలో చాలామంది తమకుగల అసూయను గమనించలేరు. ఈ అసూయ వలన తనలోని దైవత్వమును పొందుటకు చేయు ప్రయత్నమునకు దూరమగుదురు. ఈ అసూయా ద్వేషములు సాధకునిలో గల దయ, కనికరము మొదలగువాటికి దూరమయి, నిష్కపటత్వము పోయి అసందర్భముగ ప్రవర్తించుట జరుగును.

ఒకసారి అసూయ అనే ఊబిలోనికి ప్రవేశించిన తరువాత దానినుండి బయటపడుట అసాధారణ విషయము.

ఒక మంచిపని చేయాలి అంటే మెల్లగా, శాంతంగా చేస్తాము.అదే ద్వేషముతో చేసేపనులు చురుకుగా, పూర్తి సామర్ధ్యముతో చకాచకా చేయుట జరుగును.

ఈ అసూయా ద్వేషములబారిన పడకుండవలయునన్న ఇతరులకు మంచి చేయుట అలవాటు చేసుకొనవలనయును. ఎవరినైతే మనము ద్వేషించుచున్నామో వారితో నిష్కపటముగ స్నేహముచేయుట ద్వారా ద్వేషమును అణచివేయవచ్చును.

ఇతరులకంటే ఉన్నత స్థితిని పొందవలయుననుకొనుట మంచిదే కానీ మన ఎదుగుదల వారినిఅణచి కాకూడదు. ఇతరులపై పెత్తనము చేయవలయనను ఆలోచన అనేది ద్వేషము అసూయ వలననే జొరబడును. మనము సహ జీవులము. ఇతరులపై పెత్తనము చేయవలసిన పనిలేదు. మన పని మనది వారి పని వారిది.

ద్వేషమునుండి తప్పించుటకు లిఖించబడిన ఎలాంటి న్యాయ సూత్రములు ఏవియునుస్పష్టతన,స్వచ్ఛతను తెలియచేయలేదు. కానీ వివేకము ఒక్కటియే మెరుగుపరచగల వ్యాఖ్యానమును చేయగలదు.

ప్రతివాళ్ళు ఇతరులను వారు ద్వేషముతో ఉన్నారు అని గమనించగలరు, కానీ తనలోని ద్వేషస్వభావమును గమనించలేరు.

ఇతరుల ద్వేషమును గరించి తీర్పు చేయునప్పుడు నీవు తీర్పునకు గురికాకుండా చూచుకొనుము.

"Judge not that ye be not judged"

నీచుట్టూ ఉన్నవారి చెడు లక్షణముల గురించి ఒక అభిప్రాయమునకు వచ్చు సమయములో నీ గురించి నీవు ఆలోచించకొనుము.

"Life is too short to waste
in critic,peep or cynic bark



Twill soon be darj"

మన జీవితము చాల చిన్నది. దీనిని పనికిమాలిన పనులకు వినియోగించుట వివేకి లక్షణము కాదు. ఇతరుల గుణదోషములను విచారణ చేయుటకు ముందు ఇతరుల జీవితములోనికి తొంగిచూచుట, ఇతరులెడ కీడునెంచుట, వాటిని పరులకడ ఏకరువు పెట్టుట, మొదలగునవన్నియు మనకుగల జీవిత కాలమును వ్యర్ధముచేసుకొనుట క్రిందికి వచ్చును.

ద్వేషముతో వ్యక్తి ఎదుటి వారిని గురించియే ఆలోచించును. తనగురించి ఆలోచించుటకు అతని మనస్సు ఒప్పుకొనదు. అందువలన అతనికి మానసిక ప్రశాంతత కరువగును. ఆధ్యాత్మికముగ అతను అంతర్ముఖ స్థితిని పొందుట కష్టమగును.

మన సాధన మనకు ఆధ్యాత్మిక ఎదుగుదలను ప్రసాదించును. ఆధ్యాత్మికత తనదైన స్వవిషయము.సాధకునికి స్వకీయ ఉన్నతికి సంబంధించినది. సాధకుడు ఇతరుల ఉన్నతిని ద్వేషించినంత మాత్రమున తనకు కలిగెడి ఉన్నతి లేదు. ఒక స్థాయిని పొందుటకు అవసరమైన ప్రయత్నము ఉండవలయును.అసూయతోనో, ద్వేషముతోనో పోటీ పడుటవలన ఉపయోగము లేదు. ఆధ్యాత్మిక ఉన్నతి అనేది ఎవరికివారు పొందవలసిన గమ్యము. ఎవరి సామర్ధ్యము వారిది. ఎవరి వేగము వారిది. ఆంతరంగికము ఎవరి అడ్డంకులు వారివి. వారి పూర్వ జన్మ సుకృతము పై ఆధారపడును. అడ్డంకులు తొలగించుకొను, తన అస్థిత్వ వేగమును పెంపొందించుకొనట వలననే ఉపయోగము.

అసూయా ద్వేషములకు దూరముగ ఉండుట సాధకునికి అవసరము. ఎంత దూరముగ ఉన్న అంత ఉన్నతి త్వరితగతిన లభించును.

# Symbols - Explanation

. . . . గతసంచిక తరువాయి

## ట్రయాంగిల్

ట్రయాంగిల్: ట్రయాంగిల్ అనగా మూడు కోణములు కలిగిన ఒక 'టూ డైమెన్షనల్' ఆకారము. దీనికి మూడు శీర్షములు, మూడు భుజములు ఉండునని మనకు తెలియును.

ఈ ట్రయాంగిల్‌కు ఆధ్యాత్మిక పరముగ ఏమి ప్రయోజనము ఉందో మనము అవగాహన చేసుకొనవలసి ఉన్నది.

ఒక త్రీ డైమెన్షనల్ ఫిగర్‌కు గానీ ఫారమ్‌కు గానీ "టూ డైమెన్షనల్ "పిక్చర్" లేక "ఫ్రేమ్" ఆధారము. పిక్చర్‌కు దాని మూలము అయిన హద్దులు కలిగిన రూపరహిత "ఎనర్జీ ఆవరణ" మూలము.

ఒక ఆవరణలోని విషయములను అంచులు లేక హద్దుల తోటే కట్టడి చేయగలము. రెండు హద్దులతో ఒక కోణము మాత్రము ఏర్పడును. అది ఒక ఆవరణకు రెండువైపుల మాత్రమే అంచులుగా ఉండగలదు. కోణము మూడవవైపు ఓపెన్‌గా ఉండును. అందువలన కోణము సంపూర్ణముగా ఒక ఆవరణను కట్టడి చేయలేదు. ఒక ఆవరణను కట్టడిచేయవలయునన్న కనీసము మూడు హద్దులు అవసరము. త్రిభుజము ఒక్కటియే కనీసపు హద్దులతో కట్టడి చేయగల ఆకృతి. ఒక ఆవరణకు హద్దులు లేకుండా సంకోచ వ్యాకోచములు తగిన ఫలితమును ఇవ్వలేవు. హద్దులతో మూసి ఉంచని ఆవరణలోని ఉఛ్వాస నిశ్వాసలు ఉపయోగ రహితముగ 'వేపర్' లో కలిసి పోవును. సంకోచ వ్యాకోచ నిర్వహణ లేనిది మార్పునకు అవకాశము లేదు. మార్పు లేనిది ఉన్నతి లేదు.

ఒక ఆవరణలో ఏదైనా క్రియా విధానము జరుగవలయునన్న ఆ ఆవరణలోని ఉచ్ఛ స్థితి గల మూడు స్థితులను కలుపు రేఖల



వలన ఏర్పడిన ఆకృతిగా గల ఒక ట్రయాంగిల్ (త్రిభుజము) అవసరము. ఆ ఆవరణలో జరుగు క్రియావిధానము ఆ మూడు శీర్షభాగముల సమీకృత కారణము వలన జరుగును. అనగా ఉచ్ఛస్థితి గల ఆమూడు ఫోర్సులు (మూడు కారణములు) కలిసి ఒక కారణముగ పనిచేయును.

ఒక ఇండివిడ్యువల్ తన పరిణామము కొరకు ఈ విశ్వములో విశ్వం లోని చిన్నా పెద్ద పరిపాలకులనే ఫోర్సులతో కలగాపులగమయి, ఒక మాంగీ రూపమును ఏర్పరచుకొని తన జన్మ పరంపరను కొనసాగించుకొనుచున్నది. ఈ పాకులనే మనము దైవీయ శక్తులుగ గమనించవలయును.

ఈ మాంగీ ఆవరణలో అనేక అస్థిత్వములు ఉలాన్స్‌గా ఉన్నవని మనకు తెలుసు. ఈ అస్థిత్వములు ఒక సిస్టమ్ లో అనేక విధములుగ ఒకదానితొ ఒకటి సంయుక్తమై (కలిసి) ఉన్నవి. వాటిలో పెద్ద ట్రయాంగిల్స్, చిన్న ట్రయాంగిల్స్ గల త్రిభుజములు ఉండుటకు అవకాశము కలదు. ఇవి ఇచ్చు పరిణామములను ప్రతి రూపము పొందవలసి ఉన్నది.

శక్తి (అది పాలకుల శక్తి గానీ, ఇండివిడ్యువల్ శక్తి గానీ) దానిని ఒక సర్కిల్ తో సింబాలిక్‌గా సూచించుట జరుగును. ఒక పొటెన్షియల్ ఎనర్జీ (రూప రహిత ఎనర్జీ) చలన శక్తిగా మారుట ఒక వైబ్రేషన్(ఒక తరంగము)గనే వెలువడును. నిశ్చల స్థితిలోని ఒక వైబ్రేషన్ ఒక సర్కిల్ గనే దర్శనీయమగును.

ఒక సర్కిల్ ను శక్తికి సింబల్ గా అనుకొన వచ్చును. ఈ శక్తి సర్కిల్ అగుటకు నాలుగు క్వార్టర్లగా ఎదిగినది. ఈ శక్తి కుంచించుకొనిన ఒక స్క్వేర్ అగును. స్కేర్ కుంచించుకొనుట అనగా ఈ నాలుగు క్వార్టర్ల కుంచించుకొనుటయే. సర్కిల్ లోని ప్రతి క్వార్టరు దేనికదిగా కుంచించుకొనిన ఒక సర్కిల్ ఒక స్కేర్‌గా కుంచించుకొనను.



సర్కిల్ - స్కేర్ అగుట



సర్కిల్ లోని స్కేర్ సర్కిల్ అగుట

అనగా ఒక రూప రహిత స్థితి రూపము పొందుటకు అది ముందుగా ఒక స్కేర్ అగును. సర్కిల్ అంచులోని రెండు క్వార్టర్ల మధ్యభాగము కుంచించుకొని స్కేర్ కు భుజముఅగును. నాలుగు క్వార్టర్లు ఒకే సారి కుంచించుకొనిన సర్కిల్ స్కేర్ అగును. మరల కుంచించకొనిన స్కేర్ సర్కిల్ అగును.ఈ విషయము పై బొమ్మల ద్వారావిశదమగును.

ఒక స్కేర్ లోని ప్రతి క్వార్టర్ స్థానము ఇంకనూ కుదించుకొని కేంద్రమును చేరలయునని ప్రయత్నము చేయును. తన ఈ ప్రయత్నములో స్కేర్ లోని ఒక మూలగా గల అస్థిత్వము తనతో కలిసి ఉన్న రెండు అంచులను తనతో కేంద్రమువైపునకు లాగును. ఈ స్థితిలో అది రెండు అంచులతో కలిసి కుంచించుకొని తన క్రితపు 'స్కేర్'కు 'కర్ణము' (డయాగ్నల్)అగును. అప్పుడది మూడు హద్దులు గల త్రిభుజమగును.

ఈ విధముగ కుంచించుకొను విధానములో ముఖ్య విషయము ఏమనగా ఒక ఆకృతి తన ఆది స్థాన మయిన కేంద్రమును చేరవలయుననెడి కోరిక మాత్రమే. దానినే ఇంకొక విధముగ చెప్పిన తను కోల్పోయిన తృప్తిని మరల పొందు ప్రయత్నము క్రిందకు వచ్చును.





1 2 3 4

ఒక స్కేర్ ట్రయాంగిల్ అగుట పైన గల 1, 2, 3 ఫిగర్‌లలో చూపబడినది. 4వ ఫిగర్ లో ఒక స్కేర్ లోని ఒక భుజము అంచున గల ఒక ఫోర్స్, ఆ ఫోర్సు కు ఎదురుగా గల అంచును ప్రభావితము చేస్తూ దాని కదలికలు ఎన్ని రకముల త్రిభుజములుగా ఏర్పడగలదో చూపించట జరిగినది.

4 వ ఫిగర్ లో గల ట్రయాంగిల్స్ లోని రకములు.

1. అబ్‌ట్యూజ్ యాంగిల్డ్ ట్రయాంగిల్ (గురుకోణ త్రిభుజము)
2. వర్టికల్ ట్రయాంగిల్ (లంబకోణ త్రిభుజము)
3. ఐసాసులస్ ట్రయాంగిల్ (సమద్విభుజ త్రిభుజము)
   ఈక్విలేటరల్ ట్రయాంగిల్ (సమ త్రిభుజము)
4. ఎక్యూట్ యాంగిల్డ్ ట్రయాంటిల్ (అంబకోణముకంటే తక్కువ కోణములు గల త్రిభుజము)

మిగతా . . . . రాబోవు సంచికలో

# మాష్టర్ యం.బి.యస్. గారి లేఖలు

# యోగ విషయములు

శ్రీ కె.సీతాపతిరావు గారి లేఖలనుండి సంగ్రహితము.

లెటర్ డేటెడ్ **20-2-1952:**

యౌవనదశలో అనేకమైన ఆలోచనలు కలుగుతుంటయి. వాటిని పట్టించుకోవద్దు. ముఖ్యంగా స్త్రీల విషయంలో, అలాంటి ఆలోచనలలో నీ ధర్మపత్ని నీ ప్రక్కనే ఉన్నట్లుగ ఊహించుకో, నీవు విశ్వంలో ఒక భాగమే! పరిణామము సృష్టి అనేది నీలోను, నీ ద్వారాను కూడ జరుగుతూ ఉంటుంది. కనుక నీ హృదయాన్ని మనస్సును జాలి ప్రేమలతో నింపుకో. అప్పుడు నీకు కలిగే ఆలోచనలు నీకు, విశ్వానికి కూడా మంచిని చేకూర్చును. ఈ విషయంలో ఏమాత్రము సందేహానికి తావులేదు. సాధకుని సంకల్పబల మట్టిది. ఇతరుల విషయమట్లుకాదు. నీ ఆలోచనలు, సంకల్పములు మాష్టరుగారి శక్తి తో  కూడి వుండును. మాష్టరుగారి కరుణ (గ్రేస్) స్థూలమునుండి మహాపరనిర్వాణా వరకు అన్ని ఘట్టముల(ప్లేన్స్) లోను, ఉప ఘట్టములలోను(సబ్-ప్లేన్స్) ఉండి పని చేయుచున్నది. వీనిలో ఎక్కడనుండి అయినా ఉత్పన్నమైన దేదైనా మాష్టరుగారి కరుణతో కూడి యుండును.

ఈ విషయము సాధకునికి నుభవమునకు రావటానికి కొంత సమయము పడుతంది. నీవు విశ్వానికి ప్రతినిధివని గ్రహించటము నిన్ను నీవు తెలుసుకొనటంలో ఒక స్థితి. మాష్టరుగారు మనకు ఈ అనుభూతిని కలిగించే రోజు వస్తుంది. విశ్వంలో(సృష్టి పరిణామములో) సాధకుని భూమిక ఎట్టిదో గ్రహించగలవనుకుంటాను. "ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికేమి పోతుంది" అని సందేహించవద్దు. బ్రహ్మత్వాన్ని మానవ కృషి వల్ల సాధించేదయితేనిరుత్సాహానికి తావుంటంది. కాని మన విషయంలో అలా కాదే! అట్టి స్థితిని మనకు మాష్టరుగారే ప్రసాదిస్తాడు! వారి కరుణయే మనలను క్రమ క్రమంగా ఆ స్థితికి తీసుకు పోతుంది. అయితే ఒక్క విషయం గర్తుంచుకో. ఇప్పుడు ఎక్కడ ఏవిధంగా ఒక సాధకునికి ఈ స్థితిని పూర్ణ జాగ్రదావస్థలో ఇవ్వాలో మాష్టరుగారికి తెలుసు. అప్పటికి మనకు మాష్టరుగారు చెప్పినట్లు సక్రమంగా ప్రార్ధనలు చేసుకుంటూ ఉండటమే మన కర్తవ్యము.నీవు రోజూ ఇస్తున్న సంకల్పము మంచిదే. ఆజ్ఞ సెంటరులో వర్కింగ్ జరగటం



మంచిది. మన శరీరంలో మాష్టరుగారి కరుణ వర్క్ చేస్తున్నదనుకోవటానికి ఇది ఒక నిదర్శనము. 'ఆజ్ఞ' సెంటరు పర నిర్వానిక్ ప్లేన్ యొక్క కేంద్రము.

వీలయినంతవరకు విశ్రాంతి తీసుకో, ఆ సమయంలో "సైలెన్స్" "హార్లిస్" ప్రార్ధనలు చేసుకో. ఆ వర్కింగ్ పరిశీలించు. కళ్ళు తెరచి ఉంచినా ఫరవాలేదు.

మాష్టరుగారిమీద ఆధారపడి, వారి వాత్సల్యానికి, రక్షణకు, గైడెన్స్‌కు మనలను మనము అర్పణము చేసుకోవటము మనము ముఖ్యంగా జీవితంలో నేర్చుకోవాలి. ఈ విధంగా మనము చేస్తే మాష్టరుగారు మనలనుద్ధరిస్తాడు. ఎప్పుడూ నీ హృదయంలో మాష్టరుగారికి ఉన్నత సాథనము ఏర్పాట చేసుకో. వారే నిన్ను సరియైన మార్గంలో ముందుకు నడుపుకొని పోతారు.

నీవు నాలో జరుగు వర్కింగ్‌ను గురించి నా అనభవాలను గురించి అడిగావు కదూ! నిజం చెప్పాలంటే అవి నీ ఊహకందేవి కావు. ఒక వేళ తెలియచేయాలనుకొన్నా మాటలలో చెప్పటం చాల కష్టము. నీవడిగిన విషయాలు  నేను  బయటికి  చెప్పకూడదు. నీలోనే నీ అంతట నీవు  తెలుసుకోవాలి. "నేనెవరో? నీవెవరో? మనిద్దరి మధ్యగల అనుబంధమేమిటి? నీవు సానుభవంగా తెలుసుకోవాలంటే నీలో (సెంటర్ యాక్టివిటి) వర్కు చేయాలి. అప్పుడే నాలో జరిగే వర్కింగేమిటో నీకర్ధమవుతుంది.

సృష్టిలో మార్పులేని స్థితి తీసుకురావాలని మాష్టరుగారి సంకల్పము. అందుకొరకు **49** ప్లేనులలో ఒకదాని తరువాత ఒకదానిలో వర్కు జరుగుతూ  ఉంటుంది. మాష్టరుగారే ఈ వర్కు చేసేది. ఈ వర్కింగు బుద్ధిక్ లెవెల్ వరకు వచ్చిందనుకో అంటే 'బుద్ధిక్' లో అత్యుత్తమమైన శక్తి (హయ్యర్ ఎనర్జీ) 'గుడ్‌డోమ్' రూపములో ఉన్నది. "వేగముతో గూడిన మహా చైతన్యశక్తి" యే గుడ్‌డోమ్ అనుకో వచ్చు. ఈ 'గుడ్‌డోమ్' తాను ఎప్పుడు సంకల్పిస్తే అప్పుడు ఆ శక్తిని గ్రహించడానికి మానసిక క్షేత్రం (మెంటల్ ఫీల్డ్)లో ఒక స్థూల శరీరాన్ని ఎన్నుకొంటుంది. ఈ విధంగా శక్తిని (ఎనర్జీ) గ్రహించడానికి (రిసీవ్) చేసుకోటానికి కావలసిన ఎడ్జస్టమెంట్స్ ఆ స్థూల శరీరంలో జరుగవలసి ఉంటుంది.

అయితే 'గుడ్‌డోమ్'  స్పీడ్ ను (శక్తిని) అంతా గ్రహించే శక్తి ఈ స్థూలరూపానికి ఉండదు. కొన్నికొన్ని సమయాలలో ఈ స్థూలశరీరానికి, అధికమైన 'స్పీడ్' (శక్తి) ని అందించి ఆ స్థూల శరీరాన్ని అమితంగా కదిలించి(వైబ్రేట్స్) వేస్తుంది.  ఇలా జరిగినప్పుడు, మొదట

ఆ స్థూల రూపం ఆ స్పీడ్‌కు ఎడ్జస్ట్ అయి ఆ శక్తిని గ్రహించి తరువాత దానిని ఇతర రూపాల (ఫారమ్స్)కు పంచి(డిస్ట్రిబ్యూట్స్) ఇస్తుంది. ముఖ్యంగా భూమికి, గ్రహాలకు గుడ్‌డోమ్ అందించే పూర్తి స్పీడ్ ని(వేగవంతమైన శక్తిని) ఆ స్థూల శరీరము గ్రహించి దానిని తట్టుకొని, దానిని తనలో నిల్వ ఉంచుకొని, స్థిరపడేంతవరకు ఈ పైన చెప్పబడిన విధానము (ప్రాసెస్) కొనసాగుతూ ఉంటుంది. ఎప్పుడైతే పూర్తి శక్తిని గ్రహించే శక్తి ఆ స్థూలానికి వస్తుందో, ఆ స్థితిలో బుద్ధిక్, మెంటల్ ప్లేన్లలో ఒకే రకమయిన సాంద్రత (డెన్సిటీ) స్థిరపడును. అనగా (ఎనర్జీ) తీవ్రత సమానమగును. అప్పుడు బుద్దిక్, మెంటల్ ప్లేన్లలోని (స్పీడ్) వర్కింగ్ సమానమగును. అప్పుడు 'గడ్‌డోమ్' బుద్ధిక్ ప్లేన్ నుండి మెంటల్ ప్లేన్ నుండి మెంటల్ ప్లేన్ కు దిగును. ఈ విధంగా ప్లేన్ తరువాత ప్లేన్‌లో ఈ రకమున వర్కింగ్ జరుగుతూ ఉంటుంది. చివరకు ఈ గుడ్‌డోమ్ (డైనమో)భూమిపైకి దిగి స్థిరపడును.

ఈ విధానములో సెంటర్ మేన్ (C.M.) భూమిపై గుడ్‌డోమ్ లేదా మాస్టర్ గారియొక్క స్థూలశరీరముల నున్న మాధ్యమము(మీడియమ్) అనగా మాస్టరుగారు ఘనీభవించిన హయ్యర్ సెల్ఫ్(పరబ్రహ్మ శక్తి) అయితే, స్థూల స్వరూపమయిన 'సెంటర్ మేన్' భౌతికమైన భూమిపై (ఫిజికల్ ఎర్త్) మాస్టరుగారి ప్రతినిధి అన్నమాట. సెంటర్‌మాన్ తనలో జరిగే వర్కింగ్‌ను ఇతర సాధకులకు పంచి ఇవ్వటం జరుగుతుంది. ఇలాగే భూమికి విశ్వానికి ఎవరైతే సి.యమ్.ను తననుగానే చూచుకుంటారో (those who treat center man as their own self) అనగా ఎవరైతే సి.యమ్. కు తమ హృదయ స్థానంలో స్థానం కల్పిస్తారో వారు మాస్టరుగారి **grace** (కరుణ లేక శక్తి), అధికంగా గ్రహింపగలిగి సి.యమ్.తో ఒకే స్థాయిలో ఉండటం జరుగుతుంది. ఆ రకంగా సి.యమ్.తో లేక గుడ్‌డోమ్‌తో లేక మాస్టరుగారితో (ఇద్దరు ఒకటేనని భావమే) ట్యూన్ అయినవారిలో వారి ద్వారా వారిని సెంటర్లుగ ఏర్పరచుకొని, మాస్టరుగారు తన వర్క్ నడిపించుకొని పోతూ ఉంటాడు. అనగా అట్టివారు పరిమితమైన రూపంలో బ్రహ్మత్వాన్ని పొందుతున్నారన్నమాట. (One realises one's own self in limt) ఇప్పుడు నేను చెప్పినదంతా పూర్తిగా అర్థం కాకపోతే కలవరపడవద్దు.అంతా సమయం వచ్చినప్పుడు నీవే తెలుసుకొనగలుగుతావు.

మిగతా . . . . . . . రాబోవు సంచికలో



# మిత్ర వాక్యములు

## ప్రాపంచిక వ్యసనములు - దురవస్థలు

■ బాధలకు కారణమేమి? సుఖమనునదియే దుఃఖమునకు మూలము. సౌఖ్యమనునదెల్లప్పుడును, బాధ, భయము, తృష్ణ (craving), పాపము, చింత(care), వ్యాకులత (warry), మనస్తాపము మొదలగు సంకటములతో మిళితమై ఉండును. అందుచే అట్టి సౌఖ్యమును నిజమగు సౌఖ్యముగ నెంచుటకు వీలు లేదు అని అందరూ చెప్పుకొనుట సర్వ సామాన్యమే. కానీ ద్వంద్వములన్నియు మనలను ఉద్ధరించుటకు అవసరమైన పరిణామములేనని గమనించవలయును. అవి లేనిది జీవితము లేదు. జీవితము లేనిది క్రమ ఉన్నతి లేదు. జీవితమే మోక్షమునకు మార్గము.

■ అదియునుగాక నీవు గంభీర భావముతో యోచించి వృదక్కరణము(analysis) విభజించి విమర్శనచేయుటకు మొదలిడినప్పుడు సుఖ దుఃఖములు రెండునూ మన పరిణతికి అవసరము అనియు రెంటినీ గమనించుట అలవాటు చేసుకొనిన జీవితముపై ప్రేమ కలుగును. సుఖ దుఃఖముల రెంటినీ సమ దృష్టితో చూచుట అలవాటగును. ఆవిధముగ అలవరచుకొనుటయే ఋషి లక్షణము.

■ జీవితము మిధ్య కాదు, జీవితము సత్యము అని సదా జ్ఞప్తియందుంచుకొనవలయును.

■ నిముష నిముషము ఇంద్రియములు నన్ను మోసము చేయుచున్నవి అని, ఇంద్రియములనగా గారడీ చేయువారుగా లేనిది ఉన్నట్లుగా చూపువారుగ పరిగణింపరాదు. ఇక్కడ లేనిది అంటూ ఏమీ లేదు. నేను ఉన్నాను. ఈ ప్రపంచము ఉన్నది. ఇది మనకొరకే ఉన్నది. ప్రపంచమున మనదైన దానిని మనకు అందించుటకు ఇంద్రియములు

ఉపకరించును. ఇంద్రియములు మనకు సుఖ దుఃఖముల ద్వారా మన తనమును మనకు అందించు పరికరములుగ గమనించవలయును.

■ నీవు సుఖ దుఃఖములను పొందుటకు వస్తు సమితిపై ఆధారపడవలసి ఉన్నది. ఆ వస్తుజాలములో దాగి ఉన్న స్వంత మూల అస్థిత్వములను నీవు గ్రహించవలసి ఉన్నది.

■ సుఖ దుఃఖముల కొరకు మనము వస్తుజాలమును స్వంతముగ గ్రహించుట గానీ లేక ఇతరుల సహకారముతో గ్రహించుట జరుగును. ఈ విధముగ ఆధారపడుట అంతమయిననే స్వతంత్రత ఏర్పడును.

■ శాశ్వతమగు నట్టియు, వస్తుజాలముపై ఆధారపడునట్టియు ఉత్కృష్టమగు సౌఖ్యమునే సంపాదింపవలయును.

■ గౌరవమర్యాదలను, పేరు ప్రతిష్టలను, బిరుదములను, విద్యలయందు గొప్ప పరీక్షలయందు గెలుపు సంపాదింపవలయుననెడి కోర్కెలను విసర్జింపుము.ఇవన్నియు అనుపయోగకరములు. ఎందుకును కొరగానివి. వీని యందేవియును నీకు శాశ్వత తృప్తి నొసంగజాలవు, కానీ ఇవి నీయందహంకార కామోద్రేకమును వృద్ధిపరచును. డాంబికతను ఎక్కువ చేయును. ఇవన్నియు మనస్సునకు మత్తెక్కించును. మనో చాంచల్యతను కలిగించి నిన్ను దౌర్భాగ్యస్థితికి తెచ్చును. అందుచేతనే రాజా భర్తృ హరి, గోపీచంద్, బుద్ధుడు మొదలగువారు రాజ్యములను, సంపదలను, గౌరవమును త్యజించి యుండిరి. ఇవన్నియును వారి దృష్టియందు తృణప్రాయములు.

■ కేవలము జీవిత విధానమును పట్టుకొని వ్రేలాడకుము. నిర్భీతితో వైరాగ్యముతో జీవితమును గడుపుము. నీ భయ కారణములు నశించును. ప్రపంచమునకంతయు ప్రభువగు వానిని ఆశ్రయించిన నీ లక్ష్యము కడతేరును.

సేకరణ సవరణ : జె.నారాయణ మూర్తి



# M.T.A.Letters

## Letter No:12

. . . . గతసంచిక తరువాయి

**3/96/1 : 2.** ప్యూపిల్ (సుందరమ్) అతని పనిలో అతను ఉండి మాస్టరుగారి కొరకు యం.టి.ఎ. గారి ఉపదేశములను గ్రహించు స్థాయిలోనే ఉన్నాడు.

**4/96/2 :** ప్రియమైన బోధకుడా(ప్రియమైన మహాత్మా అని యం.టి.ఎ. గారు మాస్టరుగారిని సంబోధిస్తున్నారు.) నేను సమాచారమును పొందుటలో ఆలస్యమగుటయే నా నుండి సమాచారము ఆలస్యమగుటకు కారణము.

**5/96/3 :** నేను గతములో ఏక చిత్తముతో మీ జ్ఞాపకార్ధము వ్రాత ప్రతిలో మీ సతీమణిని నా బోధనలను నానుండి గ్రహించుటకు నియమించితిని.

**6/96/4 :** ప్రియమైన విద్యార్థి(సుందరమా) నిర్మాణ సూత్రములు వ్రాయుట గురించి మిమ్ములను వాటి వివరణ వ్రాయుటకు కానీ, సొసైటీ సభ్యులను విచారించి నా పిలుపు విషయములు వాళ్ళకు వివరించుటకు మిమ్ములను నియమించుచూ, ఆమె ఆ స్థానములో ఉంటుంది అని తెలియజేయుచున్నాను.

**7/97/1 :** మీరు వ్రాసుకొనుటకు ఇచ్చిన అనేక సమాచార విషయములు, నా బోధనలు అనేక విధములుగా ఇవ్వబడినవి. ఇప్పుడు మీ (ఫ్రండ్స్ సొసైటీ) పురోగతికి ఇంకా కొన్ని భాగములు ఈ అనుసంధానము విడిపోకుండానే మీ సాధన నిమిత్తం ఇవ్వబోవుచున్నాను.

**8/97/2 :** Dear Sty.Teacher ( Sty = Society)

ప్రియమైన ఫ్రండ్స్ సొసైటీ బోధకుడా మీరు (జెనిత్) ఊర్ధ్వ బిందువును(అత్యున్నత స్థానమును) చేరునంత వరకు మీ సొంత అభిప్రాయముల వలన ఉపయోగము లేదు. ఏది ఏమైనప్పటికీ మీరు ఆ స్థానమును చేరుటకు కొంత సమయము పడుతుంది. నేను ఎలాంటి

సంబంధము లేకుండా మీ సొసైటీకి విడిగా ఉన్నాను. కాబట్టి మీరు ప్రశాంతముగా, నియమిత కాలములలో సొసైటీ సభ్యులచేత సాధన చేయించి మీ సొసైటీనీ, మిమ్ములను ఉన్నత పరచుకొనగలందులకు వర్కింగ్ ను పొందవలసినది. మీరు మీ సొసైటీ సభ్యులకు ప్రత్యేకముగ బోధనములు చేయుచుండవలసినది. ప్రియమైన బోధకుడా దొంగిలించబడిన ఆస్థి విషయముల వెతుకులాట గురించి, ఇతరులను గాయపరచు ఎలాంటి సమాచారముల గురించి, వ్రాతమూలకము గాని, తెలియని సమాచారముల గురించి ఒక జ్యోతిష్కుని వలె వాటి జోలికి వెళ్ళవద్దు. నూతన నిర్మాణ సూత్రముల వలన వచ్చెడి ఉపశమనములకు, వాటిగురించిన వివేకవంతమైనవిచారణకుఆవసరమైన కారణములములను వెతికి సఫలము చేయవలసినది. ఆ నిర్మాణ సూత్రములు శాశ్వత ఆనందమునిచ్చును. నిశ్చల చిత్తముతో ప్రశాంతముగా ధర్మమును నెరవేర్చవలసినది. ఇతరులకు ఎలాంటి సంశయములు కలుగకుండని విధముగ మీరు ఉండవలసినది. ఈ సిద్ధాంతములు మీకొరకే కాకుండా, మీ విద్యార్థికి మీ మీడియమ్స్‌కు వర్తిస్తవి. మీకుగల ప్రశ్నలను, సమాధానము కొరకు మీ విద్యార్థి ద్వారా నా వద్ద ఉంచండి.

**9/98/1 :** సమాధానములు మీ సాధన ద్వారా తెలియబడును.

మీ మనస్సును జ్ఞానవంతము చేయు ఈ సిర్మాణ సూత్రములను సమయపాలనతో సాధన చేసి అభివృద్ధి పొందవలయును. మీరు చేయు పనులు, కార్యములు శుభ్రమైనవి అయి, స్నాన, పాన, అనుష్ఠానములు, నేను ఉదయం 7 గంటలప్పుడు చెప్పినట్లుగా ఎల్లప్పుడూ సమయపాలనతో సాగవలయును.

**10/99/1 :** మీరు పవిత్రమైన విభూతిని పెట్టుకొని మీ వర్చస్సు చూచుటకు పవిత్రముగ ఉండవలయును. ఇతర అభిప్రాయములను, భావములను వినవద్దు. వాటి ఫలితముల కొరకు ప్రయత్నము చేయవద్దు. నేను మీ సంకల్ప శక్తిని, మీడియమ్స్ ఉపయోగార్థము వారికి ఈ నూతన సిద్ధాంతములను అర్థమగునట్లు తెలియజేయు సామర్థ్యమును ఇచ్చినాను.



సమకాలీయ భావములు తగిన విధముగ లేక అసంపూర్ణముగ నున్నవి. నేను మీ విద్యార్థికి అతనిని ప్రశ్నింకముందే అతను వాటి ఫలితములను ఇవ్వగల స్థితి ఇచ్చాను. అయినను అలాంటి వాటి కోసం అతనిని వాడు కోవద్దు. మీరు యాస్ట్రల్ ఫీల్డ్‌లో అనుభవమునకు తెచ్చుకున్న అభిప్రాయములను మీరు స్థూలముగ అవగాహనతో కూడిన ఫలితములను పొందిన తరువాత ఆ ఫలితములను ఇతరులకు స్థూల అవగాహనకువచ్చినట్లు చేసిన తరువాతనే మరియొక దానికి తృప్తికరమైన జ్ఞానముతో ముందుకు పోవలసినది. వాళ్ళ శరీరము లో స్థూల ప్రజ్ఞ ఉండి వాళ్ళు యాస్ట్రల్ శరీరముతో అన్ని అనుభూతులను పొందునట్లుగ చేసిన అది వాళ్ళకు ఆశ్చర్యమును కలుగ జేసి సంతృప్తిని ఇవ్వగలదు.

**11/100/1 :** విద్యార్థి 20 నిముషములు విశ్రాంతి తీసుకొనవలసినది.

Pupil MTA
For Master 1

# M.T.A.Letters

## Letter No:13

11.15 P.M. **కుంభకోణం 15-6-1910**

**1/100/2 :** విద్యార్థి అయిన సుందరమునకు ఇప్పుడు కొంత విశ్రాంతి దొరికినది. అందువలన అతను వ్యాపారమునకు వెళ్ళాడు. అటువంటి పరిస్థితులలో అతని ఆ సక్తిని ఆకర్షించి ఈ నిర్మాణసూత్రముల బుజువులను మరింత వృద్ధిపరచుటకు నేను బుద్ధిపూర్వకముగ ఈ బోధనలను సొసైటీ సభ్యులు, ప్యూపిల్ మాష్టరు పొందు నిమిత్తం ఇచ్చుచున్నాను.

**2/101/1 :** మొట్టమొదటి సిర్మాణసూత్రము. ఇది మీ సొసైటీ క్షేమము, శ్రేయస్సు కొరకు మీ మాష్టరుగారికి అంతర్జ్ఞానమును ప్రసాదించి

వికసింపజేయుటకు జ్ఞాపకార్థము వ్రాసుకొనవలసినది. సొసైటీ అభివృద్ధి చెందవలసి యున్నందున ఈ క్షేమ సమాచారము అభినందనీయతకు తగినది. ఈ నిర్మాణసూత్రములు అభివృద్ధి చెందవలసిన కాలములో ఉపయోగ పడును. ఇవి మాస్టరు ఉన్నతికే కాక సొసైటీ ఉన్నతికి కూడా ఉపయోగము. అవి సొసైటీ క్షేమము కొరకు ఇవ్వబడినవి. మీడిమయులను ఉదార హృదయముతో బద్ధులనుగ జేసి వారిని (1/2) అర్ధ భాగ స్థితికి అభివృద్ధి పరచుట జరుగును.

( అర్ధ (1/2) లేక ' సెమీ ' భాగ స్థితికి అభివృద్ధి పరచుట గురించి మనము ఇక్కడ తెలుసుకుందాము.

ఈ విశ్వములోని ప్రతి అస్థిత్వమునకు మూలము ఈ సృష్టిలోనికి వచ్చిన మూల కారణ అణువులు పూర్ణ ప్రమాణముతో లేక అర్ధ ప్రమాణముతో ఉన్నవి. అవి తమలాంటి వాటితో కలిసి కిరణములు అయినది. ఆ కిరణములు అనేక రంగులుగ విభజింపబడినవి. ఆ రంగులతో ప్రతి జీవి తన సిస్టమ్ ను ఏర్పరచుకొనినది. తన సిస్టమ్ లోని రంగులు గా గల దశల ద్వారా తన లోని మలినములను తొలగించుకొని మరల తన విశ్వములోని మూలము ను చేరుట యే విశ్వ పరిణామ క్రమ క్రియ. ఇది సాధారణ ఆధ్యాత్మిక విధానములలో జరుగుట లేదు. ఈ నూతన నిర్మాణ సూత్రముల ద్వారా తన విశ్వ మూలమునకు జేరుట జరుగునని యం.టి.ఎ. గారు సుందరముగారి ద్వారా మనకు తెలియజేయుచున్నారు.)

ఈ అర్ధభాగము ఊర్ధ్వబిందువుచేరువలకు ఉన్నతిని పొందవలసి ఉన్నది. కానీ ఈ అంతర్ జ్ఞాన దృశ్య విషయములు ఆ ఊర్ధ్వబిందుస్థితికి చేర్చలేవు. కానీ అంతర్జ్ఞానము మీడియమ్స్‌ను ఉత్సాహపరచివాళ్ళ సిస్టమ్‌ను వికసింపజేసి వారికి జ్ఞానమును, ఒకానొక స్థానమునకు లేక మనస్సుకు అవసరమైన పరిజ్ఞానమును ఇచ్చిఒక స్థాయిని కలుగజేయును. ఆ మనస్సును, ఇంద్రియ జ్ఞానమును, వివేకమును, ఉపయోగించి నీవు అదృశ్య శక్తితో (దైవీయ శక్తితో) ఎందునిమిత్తం మీరు సృష్టి చేయబడ్డారో గ్రహించ వచ్చును. ఆ దైవీయ శక్తియే మీ అస్థిత్వమునకు కారణము. నా నిర్మాణ సూత్రములను అర్ధము



చేసుకొనవలయుననెడి ఆతురత, జిజ్ఞాస, పరిశోధక బుద్ధి మీయొక్క క్రమబద్ధమైన భావములకు కారణమై, మనుష్య జాతికి ఈ భావములను చక్కగా తెలియజేయ వీలగును. సృష్టి కారణము " వన్" (One = ఒకటి; రెండు కాని స్థితి; పరబ్రహ్మము) నుండి మీరిద్దరకు అధికారము నిచ్చి నట్లు చెప్పబడినది. మీరు వాస్తవ వైఖరితో ఇంద్రియములను ఉపయోగించి జ్ఞానమును పొంది, ఆ జ్ఞానమును వికసింపజేసి, మీ అధికారములను ధృవపరచి నీట (యాస్ట్రల్ లెవెల్)మునుగిన ప్రజలనందరినీ జ్ఞానవంతులను జేసి స్వేచ్ఛకు అవకాశము కలుగజేసి స్వేచ్ఛ యైన మతమును అవలంభించునట్లు చేయ గలందులకు సృష్టి కారణము మీకు అధికారము నిచ్చి పంపినది.

(Latitudinarianism = స్వేచ్ఛమతము = స్వ ఇచ్ఛ మతము)

నీటమునుగిన ప్రజలనందరినీ : నీరు ఘనీభవిస్తే మంచుగడ్డ అయినట్లుగ మానవ రూపము రావలయునన్న యాస్ట్రల్ ఫీల్డ్ ఘనీభవిస్తేనే స్థూల ప్రపంచము, జీవ రూపములు ఏర్పడతవి. జీవులు యాస్ట్రల్ ఫీల్డ్ అనే నీటిలో మునిగి ఉన్నవారే)

ఈ విధముగబ్రతుకులనీడ్చుచున్న ప్రజలలో మీకొరకు కొంతమందిని ఫ్రండ్స్ సొసైటీగా చేర్చటమయినది. వారు అతి మృదువైన,శ్రేష్టమైన టెండర్ సిస్టమ్ కలవారు.(వారు సత్వగుణ ప్రధానులు). ఈ సొసైటీ చివరికి ఎంత ఉపయోగపడుతుందంటే కదలటానికి వీలులేని చక్రాలు లేని బండ్లను కూడా లాక్కు పోగలదు. అనగా ప్రపంచములో తృణీకరింపబడినవారిని కూడా తరింపచేయగలదు.

(ఈ పేరాలో గల కొన్ని ముఖ్య పదముల వివరణ

Holland - new found land - newfound land dogs అనే పదములు ఇక్కడ వాడ బడినవి. వీటి గురించి విచారిద్దాము.

Holland - hole land = hallow place ఉన్న land

ఒక సున్నను ( 0 ) రెండు భాగములు చేసిన అవి రెండు అర్ధ చంద్రాకారములు అగును. ఆ అర్ధ చంద్రాకార అపరిశుద్ధ కారణములే

ఈవిశ్వమునకు మూలములు. **1/2** లేక సెమీ లు గా మొదలయి ప్రతి ఒక్క జీవ సిస్టమ్ సెమీ సిలింద్రికల్ గా ఉన్నదని ఆ ' సెమీ సిలింద్రికల్ ' విశ్వ పరిణామ క్రమములో ఒక పరిపక్వపరచిన ' సెమీ ' గా మారవలయుననియు అట్టి మార్పును తీసుకు వచ్చుటకు ఈ విశ్వ పరిణామ క్రమము విఫలమయినదనియు ఆ స్థితిని ఇచ్చుట ఈ యోగము నకు సులభమనియు అతరువాత సంపూర్ణత్వము పొందుట కూడా ఈ మార్గమున సులభము అని గతములో చెప్పబడినది. ఈ అర్ధ చంద్రాకార 'సెమీ' లు ఈథరిక్‌లు. అనగా అవి తమ చుట్టూ తాము తిరుగుచూ తన ఆవరణను చైతన్యవంతము చేయుచుండును. అవి తమ చుట్టూ తాము తిరుగుట వలన అవి అసంపూర్ణ సున్న ఆవరణలను ఏర్పరచు కొనును. కానీ ఈ అసంపూర్ణ సున్న ఆవరణలు సిజమైన సున్న ఆవరణలు కావు. ఇవి అర సున్నలు తమ చుట్టూ తాము తిరుగుట వలన ఏర్పడిన అసత్యపు సున్న ఆవరణలు. వీటిని పక్వ పరచవలసి ఉన్నది. ఆ పక్వ పరచిన రెండు సెమీలు ఒకటి అయిన సున్న అవుతుంది. దీనిని మనము 'ఉయ్' అంటాము. ఈ 'ఉయ్' అయినది సున్నస్థితికి చేరినట్లు. ఈ సున్న మధ్య ఖాళీ ఉన్నది. ఇలాంటి ఖాళీలు ఉన్న 'సున్న' లు గల ప్రదేశమును యం.టి.ఏ. గారు Holland అన్నారు.

newfound land : అనగా నూతనముగ కనుగొన్న తలము

ఈ నూతనముగ కనుగొన్న లాండ్ (తలము) నే యం.టి.ఏ. గారు 'హాలాండ్' అని అన్నారు. ఇది "ఉయ్ లాండ్" . ఇది 'సెమీ' లు సున్న స్థితికి చేరి సిస్టమ్ లో కావలసిన ప్రక్షాళన కార్యక్రమమును చేపట్టిన స్థాయి. ఈ స్థాయికి చేరిన ఫ్రండ్స్ సొసైటీ సభ్యులను మాస్టరుగారు newfound land dogs అన్నారు.

dog అనగా to follow like a dog ; to track and watch constantly

ఈ స్థితికి చేరిన వారిని డాగ్స్ అనుటలో గల అర్ధము ఏమిటంటే ఈ స్థాయి నుండి జరుగు కార్యక్రమములను ఈ స్థాయి తన నుండి ప్రవహించు



ప్రాణము చేయు కార్యక్రమముల దారిని ఏర్పరచుట, స్థిరముగ వాటి క్రియావిధానమును గమనిగా గమనించుట జరుగును. వీరు ఈ యోగ నిర్మాణ సూత్రములను ఉపయోగించుట వలన ఆ స్థితికి చేరిరి. వీరు చక్రములు లేని బండ్లను ఈడ్చుకొని పోయి గమ్యస్థానమునకు చేర్చుటకు వీరినే వాడుకొందురు. వీరు విశ్వపరిణామ క్రమములో చేరలేని స్థితికి ఈ యోగము ద్వారా చేరిన వారు. వీరు విశ్వ పరిణామ క్రమములో బాగా పేరు ప్రఖ్యాతులు పొందినవారే అందువలననే వీరిని well-known dogs అన్నారు. ఈ లాండ్ లో ఉన్న వారినే "ఉయ్" లెవెల్ కు చేరిన వారిగ పరిగణించాలి. గాలిలో తేలియాడు మంచు కుంచించుకొనుట వలన మంచు గడ్డ అయి నీటిలో కదలగలిగి తయారయినట్లుగ ఈ వెల్ నోన్ డాగ్స్, అర్ధ ప్రమాణ అంశ నుండి సున్న ప్రమాణ అంశ కు చేరి విశ్వాతీతములో (వ్రేలాడుచున్నటువంటివి).

ఈ సొసైటీ చక్రములు లేని బండ్లను కూడా గమ్య స్థానమునకు లాగ గలదు. ఈ నడవలేని బండ్లను ( సామాన్య మానవులను) హాలాండ్ లోను,న్యూలాండ్ లోను లాగి గమ్యమును చేర్చుటకు ఈ డాగ్స్ ను ఉపయోగించ వచ్చును. నేను ఖచ్చితముగ సరిపోవు మంచుగడ్డ ఉపమానమును చెప్పినందుకు సంతోషించుచున్నాను. ఇలాంటి బండ్లను కూడా ఒక సొసైటీగా ఒక స్నేహ బృందముగ చేర్చినందుకు సంతోషముగ నున్నది. ఈ విషయముల మీద ఆపేక్ష కలుగజేయుటకు మీకు బోధించిన వాటిలో శ్రేష్టమైన వాటిని శాస్త్రీయముగ ఎన్నుకొనుటవలన మీ జ్ఞానచలన వేగము పెరిగి బుద్ధికుశలతమీద ఆపేక్ష కలుగజేయుటకు మీకు బోధించిన వాటిలో శ్రేష్టమైన వాటిని శాస్త్రీయముగ ఎన్నుకొనుటవలన మీ జ్ఞానచలన వేగము పెరిగి బుద్ధికుశలత వేగవంతముగ పనిచేసి తలపులు ఉద్భవించి మీ జ్ఞాన స్థాయి ఊర్ధ్వ బిందు స్థాయి ("జెనిత్") వరకు పెరుగును. ఈ సూత్రములు ఏవిధముగ సృజింపబడినవి, ఎందునిమిత్తము ఏర్పాటు చేయబడ్డవి, ఏ ఏ ఫలితములు వాటివల్ల వస్తవి, తెలియునట్లగ జేసి మిమ్ములను ఊర్ధ్వ బిందు స్థాయికి చేర్చగలవు. నిరంతర జ్ఞాన శక్తితో, దైవీయమైన దృష్టితో (అచింతిత దృష్టితో) ఈ నిజమును మీకు

చెప్పుచున్నాను. మీకు ఈ అతి సున్నిత నిర్మాణ సూత్రములను వాటి భావములను ఉపయోగించుకొనుటకు(సాధన చేయుటకు)అవసరమైన శక్తిని ఇచ్చి దైవము వాటి పూర్తి ఫలములను మీరు పొంది, వాటిని తృప్తి కరమైన ఫల నిజ నిరూపణ జరిగి వాటివలన ఇతరులు కూడా నమ్మకములను అనుభవ పూర్వకముగ పొందగలరని చెప్పుచున్నాను. కర్మ వలన వచ్చుదండనల గురించి ఉన్న భావములను వెళ్ళ గొట్టి ఆ కర్మలు (ఉపయోగ పెట్టకుండా మిగిలి పోయి ఉన్న ఫోర్సులు) ఉన్న తావులందు ఆత్మబలమును ప్రవేశ పెట్టి ఆ కర్మ మార్గ ఆనవాలు గమనించి అవసరమైన భావములను మనస్సునందు కలుగునట్లు చేయుటకు మీకు, మీ సొసైటీ సభ్యులకు అవసరమైన పోషక విలువలను అత్మ బలము అక్కడ ఉత్పత్తి చేయును. బంధువులు, ఈ విషయములు తెలియని వారు వీటి గురించి విని మిమ్ములను ప్రశ్నించి మీ పరిపాలన విధానముమీద నమ్మకము కలిగి ఆ నమ్మకముతో సొసైటీ ధర్మమును మరణశాశనముగ ఆమోదింతురు.

(సాధకుడు ఉపశమనము కొరకు ప్రయత్నము చేసినప్పుడు అతనికి ఉపశమనమును కలుగజేయును. ఈ ఉపశమనమునకు అవసరమైన కారణములను సాధకునిలో ప్రవేశ పెట్టుట జరిగి ఉపశమనము వచ్చును. ఈ కారణముల ఉద్భవ విషయము జిజ్ఞాసతో పరిశీలించుట వలన అతని ఉన్నతి మొదలయి సాధకుని క్రమముగ లక్ష్య సిద్ధికి చేర్చును.)

మిగతా . . . రాబోవు సంచికలో

**గమనిక:** మే - జూన్ 2013 - 3 సంచికలో 42 వ పేజీలో మొదట నుండి రెండవ లైన్ లో తప్పుగా ప్రింట్ అయినది. పొరపాటున ప్రూఫ్ రీడింగ్ లో గమనించలేదు.

తప్పు : తన వేగవంతప్రక్షాళనను అమలు జరుప వీలు **పడదు.**

ఒప్పు : తన వేగవంతప్రక్షాళనను అమలు జరుప వీలు **పడును.**



# యోగజీవితము

యోగసాధనా సమయములో పూర్ణమైన నిశ్చలత వుండాలి. యోగము గొప్పది. ఆనందము గొప్పదే, ఈ రెంటిని కలిపితే యోగానందము. మన యోగము సిద్ధించినప్పుడు మనము అనుభవించేది యోగానందమే. మానవులను బ్రహ్మానమానులను చేయుటకు సత్యలోకమునుండి భూమండలానికి దిగివచ్చిన ఆదిబ్రహ్మాంశము మాస్టర్ సి.వి.వి. గారిది. మాస్టరుగారినిగురించిన ఆలోచనలు వచ్చినంతమాత్రముననే మనలో ఒక విధమైన ఉద్రిక్తత, నరముల జలదరింపు, వైబ్రేషనులు వుత్పన్నమగును. మనయోగములో ముఖ్యమైన ఘట్టము, ఎప్పటికీ నశించని, శాశ్వతమైన నూతన రూప నిర్మాణము. మనకు మాస్టరుగారి రక్షణ నిత్యము తోడు నీడ లాగా వుంటుంది.

సాధకులు డెవలప్(అభివృద్ధి) అవుతున్నకొలది వారిలో మాస్టరుగారి గ్రేస్‌ను, (కరుణ,శక్తిని) గ్రహించే శక్తి బాగా పెంపొందుతూ ఉంటుంది. దానిని గ్రహించి పంచి ఇచ్చే శక్తి కూడా అలాగే పెరుగుతూ ఉంటుంది. మిమ్ములను నాతో సమానులనుగా చేస్తాను అనే మాట కూడా నిజమవుతుంది. మాస్టరుగారి ఫ్లో (కరుణ) ను రిసీవ్ చేసుకోవటంలో కూడా ఒక రిథమిక్(లయబద్ధమైన) ఏర్పాటు ఉంటుంది. జాగ్రత్తగా పరిశీలించండి.

మానవుని శరీరంలో ఆల్‌బిట్ స్థానము బ్రహ్మరంధ్రమునకు కుడి భాగమున వున్నది. అదే మన శరీరంలొ మాస్టరుగారి స్థానము. ఇచ్చట నుండి నూతన దివ్య రూప నిర్మాణము కొరకు జరుగవలసిన కార్యక్రమమును మాస్టరుగారు గైడ్ చేయుచున్నారు. నిర్మాణమునకు కావలసిన పదార్ధము మనలో నుండియే (ఆవరణ నుండియే) తీసుకొనబడును. కానీ బాహ్యమునుండి కాదు.

యోగ సాధన అంటే మనస్సును శృతి చేయటం. required tension లో ఉండటమే ధ్యానము. యోగం చేసే స్థితి నుండి మనలో యోగం జరిగే స్థితిని చేరడమే కావలసినది. సాధన సమయంలో బాహ్య దృష్టి వుండకూడదు. బాహ్యదృష్టి వున్నతికి ప్రతిబంధకము. అంతర్ దృష్టి మాత్రమే ఉండాలి. ఎక్కడ మన గమనిక పని చేస్తుందో అక్కడ ప్రాణా వుంటుంది. మన సిస్టం యొక్క డెవలప్‌మెంట్ మన గమనిక మీద ఆధారపడి ఉంటుంది. డంబాచార ప్రవర్తన స్పిరిచువల్ డెవలప్‌మెంట్ కు ఉపయోగ పడదు. సాధన సమయములో కండ్లు మూసుకొని అంతరముగ అవగాహన పెంచుకోవాలి. కానీ సాధనకు కూర్చున్న తరువాత ప్రతి సాధకుడు సాధారణముగ బాహ్యవిషయములగురించి మాత్రమే ఆలోచించును. దీనినే మాస్టరుగారు ఎడమ చేతి విధానము అన్నారు. వీటిని కర్మ సంబంధ ఆలోచనలు అంటారు. తార్కిక జ్ఞాన విశ్లేషణ వదిలిపెడితేగాని అంతర్‌దృష్టి నిలవదు. అంతర్ దృష్టి నిలబడవలెనన్న అంతయూ శ్రీవారి 'కృపాకటాక్షముల వలన జరుగును' అను భావము ఎల్లప్పుడూ ప్రత్యేకముగా సాధనా సమయమున వుండవలయును. బాహ్యచింతన వున్నంతకాలము స్పిరిచువల్ డెవలప్‌మెంట్ కు అంతరాయముగనే ఉండును

"అందరం బాగుండాలి"

సేకరణ:

ఆవుల విజయారెడ్డి,
సెల్ నెం. 96769 50261
యోగ సెంటర్
మాచర్ల
గుంటూరు జిల్లా.



## మనయోగము- పారిభాషక పద వివరణ

# ఫోర్స్ - కారణము

. . . . గత సంచిక తరువాయి

**కాన్షస్‌నెస్ . . .**

కాన్షస్‌నెస్ అనేది ఆత్మ పరమైనది. ఇది మన ఇండివిడ్యువల్ సిస్టమ్ యొక్క మొదలు నందు తన గ్రాహ్యస్థితిని మొదలు పెట్టును. ఇది క్రమముగ తన అస్థిత్వములను లేక మొనాడ్‌లను కేంద్రమునందు, పరిధి నందు కూడా ఉంచును. కేంద్రములోని గ్రాహ్య స్థితిగల మొనాడ్ పరిధిలోని గ్రాహ్యస్థితిగల మొనాడ్‌ను నడుపును. పరిధిలోని మొనాడ్ యొక్క గ్రాహ్య స్థితి సాధారణముగ బాహ్యము వైపు పనిచేయును. దానిని కాన్షస్‌నెస్ అంటారు. పరిధిలోని గ్రాహ్యస్థితి కేంద్రమువైపున గల విషయములను గ్రహించుటకు అలవాటు పడిన దానిని కాన్షస్ అంటారు. ఈ గ్రాహ్యస్థితికే ఇంకొక పేరు ఆత్మ. ఆత్మ బుద్ధి మానస అనేదానిలో ఆత్మ జ్ఞాన స్థితి. బుద్ధి వివేక స్థితి. మానస జ్ఞాన వివేకములు ప్రసరించు స్థితి, మానస ఒక లిమిట్ లేక మెమొరాండమ్ నుండి బాహ్యావరణలోనికి, బాహ్యావరణ (స్పేస్) నుండి తన లోపలి ఆవరణ వైపు మలిపిన అది ఎరుక స్మృతి జ్ఞాపకము (నాలెడ్జ్)అగును.

ఈ ఆత్మ తన అంతరమునుండి వచ్చిన శబ్దతరంగమును పది సర్కిల్స్‌గా తననుండి విడుదల చేయును. ఈ పది సర్కిల్స్ లో గల అంశలు ఆ శబ్ద తరంగములను మరల 10 సర్కిల్స్‌గా విస్తరింపచేయును.

**Voice of the lotus ten circles.** (ఇగో షర్బన్ కోర్స్ నుండి)

ఈ విధముగ ఏర్పడిన 10×10 =100 సర్కిల్స్ మొదట ఏర్పడ్డ ఆత్మ చుట్టూ ఏర్పడినవి. ప్రతి లెవెల్‌లోని ఆత్మ అంశ ఒకదానికంటే ఇంకొకటి తన సామర్ధ్యమును తగ్గించుకొనుచు ఏర్పడును. ఈ ఆత్మ త్రిపుటిగా ఆత్మ

బుద్ధి మానసగా బాహ్యమునకు ప్రసరించును. ప్రతి సర్కిల్ లోని కేంద్రము ఆ సర్కిల్‌కు ఆధారముగ పనిచేయును. ఈ ఆధారమును 'కాన్షన్స్ కాలమ్' అంటారు. ఈ కాన్షస్ కాలమ్ కెపాసిటీ దాని సోర్స్ అయిన కేంద్రములోని ఆత్మయొక్క రివాల్వింగ్ పవర్ పైన అనగా తనచుట్టూ తాను తిరుగు వేగముపైన (ఆత్మప్రదక్షణ వేగముపైన ఆధారపడును. దీని వేగము పెరుగుటకు కారణము తనలోనికి వచ్చి చేరు చైతన్యము పైన ఆధారపడి ఉండును. ఈ చైతన్యము వచ్చి చేరవలయునన్న దాని పరిధియందుగల ఆత్మాంశ మరల మరల మౌల్డ్ కావలసిఉన్నది. ఈ మరల మరల మౌల్డ్ అవుటయే జన్మ పరంపర. ఈ జన్మ పరంపర లేకుండగనే దానిని మౌల్డ్ చేయుటకు మాస్టరుగారు వారి యోగ విధానములో అనేక కోర్సులను ఏర్పరచినారు.

**To that improved conscience**

**according to the revolve of the source.**

మన సిస్టమ్‌లో గల కాన్షన్స్ (To that) పరబ్రహ్మమువరకు ఎదగవలయునన్న సోర్స్ తన చుట్టూ తాను తిరుగుట అనే ఆత్మ ప్రదక్షణ వేగము మీద ఆధారపడి ఉన్నది. ఇది జరుగ వలయునన్న కేంద్ర స్థిత ఆత్మ చుట్టూ గల ఆవరణ అతి సూక్ష్మ స్థితికి చేరిన అనగా **no obstacle** స్థితికి అనగా తనవేగమునకు అంతరాయము కలుగచేయని స్థితికి చేరవలసి ఉన్నది. అనగా తన పరిధివరకు గల ఆవరణ మహాశూన్య స్థితికి చేరవలయును. ఆత్మావరణను మహాశూన్యస్థితికి చేర్చిన ఆత్మనుండి వెలువడు ప్రకంపనలు ఎలాంటి అడ్డంకులు లేకుండా తన ఆవరణలో వ్యాపింపగలుగును.

ఆత్మ తన గ్రహించుతనమును బాహ్యము వైపు మరల్చిఉంచును. దీనికి ఇంద్రియములు సహకరించును. ఇంద్రియములలో ముఖ్యమైన మనస్సు ఈ ప్రక్రియకు ముఖ్య సహాయకారి. మనస్సు అనే ఇంద్రియమును కట్టడి చేసిన ఆత్మ బద్ధి మానస లోని మానస, మనస్సు అనే ఇంద్రియము ద్వారా బయటకు ప్రసరించుట ఆగిపోవును. అప్పుడు తన సోర్సునుండి వచ్చు ఆత్మ



ప్రవాహమును అది గమనించుట జరుగును.

అంతఃకరణ (కాన్‌షన్స్) సూక్ష్మేంద్రియముల ద్వారా పని చేయుచూ సిస్టమ్ లోని అంతరంగ అస్థిత్వములతో అనుసంధానమగుటకు ఒక ఉపకరముగ పనిచేయును. ఇది అన్ని స్థితులను స్పందింపచేయగలదు. వాటికి ప్రేరణ ఇవ్వగలదు. మన యోగ క్రియా విధానము మొత్తము స్థూల ప్రజ్ఞ ప్రమేయము లేకుండా హయ్యర్ లెవెల్స్ లోగల అనేక అస్థిత్వములు స్థూలము వరకు గల అన్నింటియందు పనిచేయుట. ఈ క్రియావిధానమునకు స్థూల ప్రజ్ఞ గమనించగలుగుట. ఈ గమనికనే మనము సాధన(ప్రాక్టీస్) అని అన్నాము. పైలెవెల్స్ నుండి క్రిందివరకు జరుగు విధానమునే మనము 'ప్రాసెస్' అన్నాము.

మనస్సు ద్వారా పనిచేయు మానస అనేది రూప స్థితిలో గల ద్రవ్యరాశి కంటే అతి సూక్ష్మమయినది. ఉన్నతమైనది. మనస్సు ఇంద్రియము మాత్రమే. అన్ని ఇంద్రియముల మాదిరిగనే మనస్సు కూడా దేహ త్యాగముతో అంతిరించును. కానీ ఆత్మ బుద్ధి మానస మాత్రము ప్రతి జన్మాంతరము ఆ జన్మలో కూడగట్టుకున్న పొటెన్షియాలిటీ (చైతన్యవేగము)తో మరు జన్మకు వెళ్ళును. ఒక ఫోర్స్‌గా పనిచేయు స్పిరిట్ మాటర్. దీని ద్వారా బాహ్యమున అంతరమున కోరిన లక్ష్య స్థితి పై మానసను కేంద్రీకరించవచ్చును. ఇది మనస్సును (ప్రొలాంగ్) విస్తరింపచేయగలదు. ఇది ఏ ఫోర్సుతో అయినా కలిసి పనిచేయగలదు.

కాన్షన్స్ కుండలిని నుండి బయటకు వచ్చిన కాన్షన్‌గా మారును. ఈ విధముగ కాన్షన్‌నెస్ గా మారినటువంటిది యూనివర్సల్ కాన్షన్‌తో చేరి రూప నిర్మాణ అనుసంధాన కర్తగా పనిచేయును.

ఈ కాన్షన్స్ ఇండివిడ్యువల్ హయ్యర్‌కు, ఎబ్సల్యూట్ అయిన పరబ్రహ్మకు కలదు. పరబ్రహ్మ కాన్షన్స్ అన్ని ఇండివిడ్యువల్ స్వభావములలో నిరంతరము పనిచేయును. అందువలననే దానిని సర్వజ్ఞత్వముతో కూడిన సర్వాంతర్యామి అన్నారు.

మిగతా . . . రాబోవు సంచికలో

# పరిప్రశ్నలు

# డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషాలు

. . . . గతసంచిక తరువాయి

శ్రీ యం.సుబ్రమణ్యం, ఒంగోలు వారు వేసిన ప్రశ్న: సాధనకు శరీరం అవసరమా? కొంత మంది వాళ్ళకొచ్చిన విజన్ ను బట్టి వాళ్ళకొచ్చిన అనుభవమును బట్టి మనతో పాటు కొంతమంది యాస్ట్రల్ రూపంలో కూర్చొని సాధన చేసుకుంటారని విన్నాను. అది కుదురుతుందా? అసలు యాస్ట్రల్ బాడీతో కూర్చొని ప్రాక్టీస్ చెయ్యవచ్చా?

జె. నారాయణ మూర్తి గారి జవాబు : మన రూపం ఎలా ఏర్పడుతుంది? ఎలా నశిస్తుంది? క్రొత్త రూపం ఎలా వస్తుంది? వీటికి సమాధానం తెలుసుకుంటే ఈ ప్రశ్నకు సమాధానం రావచ్చని నేననుకుంటున్నాను.

మనకు (ప్రతి ఇండివిడ్యువల్‌కు) మహాపరనిర్వాణ పైన కూడా అస్థిత్వ ఉంది. 'నేను' అనేది మహాపరనిర్వాణ కంటే కూడా సూక్ష్మ స్తితిలో ఉండటం ఉన్నది. ఆ ఉన్నటువంటి సూక్ష్మస్థితిని బీజ రూపంగా మార్చటం అనేది మహాపరనిర్వాణలో మొదలవుతుంది. మహాపరనిర్వాణలో ఈ స్థూలరూపం రావటానికి అవసరమైన రూప రహిత శక్తి ఆవరణ (బీజం) ఇంకా కండెన్స్ అయి పిట్యుటరీ అయి ఇంకా కండెన్స్ అయి కుండలిని అవుతుంది. ఆ తరువాత స్థూల కుండలిని అవుతుంది. అనగా గ్యాసియస్ ఫారమ్, లిక్విడ్ ఫారమ్ అయి అతరువాత సాలిడ్ కుండలిని అవుతుంది. ఈ క్రమములో మహాపరనిర్వాణ నుండి నిర్వాణ వరకు ఎనర్జీ ఫారమ్ (రూపము లేనిది) గను స్థూల, సూక్ష్మ మానసిక బుద్ధి లెవెల్స్ వరకు రూపముగలది గను ఉండును.

ఈ ఫిజికల్ ఎప్పుడైతే డిజాల్వ్ అయిందో (దేహాత్మ దేహమును వదిలిందో) అప్పుడు అది క్రమముగా మహాపరనిర్వాణ వరకు ఆవరణలను వదిలి వేస్తూ మహాపరనిర్వాణకు పైన ఉన్న తన సోర్సుకు తను రిటరన్



అయినట్లు రిపోర్టు చేస్తుంది. అంటే రూ స్థితులు, రూప రహిత ఎనర్జీ స్థితులు అన్నీ తన మూలములోనికి కరిగి పోతవి. రూపము ఏర్పడేటప్పుడు రూపావరణలు ఉంటవి. రూపము డిసాల్వ్ అయ్యేటప్పుడు క్రమముగ రూప స్థితులు ఉండవు.

దేహము వదలిన తరువాత రూప స్థితులు డిసాల్వ్ అవని వారు ఉంటారు. అవి ప్రేతాత్మలు మరియు జీవన్ముక్తులు.

ప్రేతాత్మలు : జాతక చక్రంలోని ప్రోగ్రాం పూర్తికాకుండానే అకస్మాత్తగ చనిపోయినవారు, కర్మకాండ జరుగక ప్రేత తాపోపశమనం జరుగనందున ప్రేతలుగనే నున్నవారు ప్రేతాత్మలు. వీరు జన్మకు పోవుటకు తపన పడుదురు. ప్రశాంత ఆధ్యాత్మిక ఆవరణలు వారి తాపమును తీర్చును. అందువలన వారు మన యోగ సాధకులతో కలిసి మెలసి తిరుగుతూ వారి ప్రేత తత్వమును పోగొట్టుకొనుటకు ప్రయత్నింతురు. అందువలన వారు మనతో కలిసి కూర్చొను అవకాశము కలదు. ఈ ప్రేతలు సాధకులను ఆవహించుట వారి ప్రేత తత్వము పోయిన తరువాత ఆ విషయమును సాధకునకు కృతజ్ఞతతో తెలియచేయుట కూడా జరుగును. ఇలాంటి అనుభవములు కలవు. ఒక వేళ ప్రేత తత్వ దుష్టాత్మలు ఇబ్బంది పెట్టుటకు ఆవహించిన సాధకుల ఆవరణలోని స్పిరిచ్యువల్ శక్తిని భరించలేక వెళ్ళిపోవుటకూడా జరుగును.

జీవన్ముక్తులు : జీవం అనేది ఇండివిడ్యువల్‌కు ఒక తొడుగు లాంటిది. అగ్ని తత్వంతో ఏర్పడేది జీవం. జీవం ఏర్పడటం మహాపర నిర్వాణతో మెదలయి దొంతరలుగా ఘనీభవించి స్థూలం ఏర్పడుతుంది. ప్రతి జీవి ఒక మన్వంతరములో తీసుకొనవలసిన జన్మ పరంపరల ప్రోగ్రాం పూర్తిచేసిన తరువాత ఆ మన్వంతరం అయ్యేవరకు ఈ జీవావరణలో జీవిగా ఉంటారు. వీరు ఇంకనూ హయ్యర్ లెవెల్స్‌కు పోలేరు. అట్లాగని జన్మ పరంపరకు రాలేరు. వారు విశ్వావరణలో ఉన్నత దశలో ఉందురు. ఇప్పుడు మనకు అందిన ఈ నూతన యోగము చేసుకొను అవకాశము అనేదానివలన పాస్ట్, ప్రజంట్, ఫ్యూచర్ లలో గల అనుభవములను

సంపూర్ణముగ తొలగించుకొని సత్యలోక ప్రాప్తిని ఇప్పుడే పొందుట. అందువలన జీవన్ముక్తులుగ నున్నవారు మనతో కలిసి ధ్యానం చేసుకొనుటకు ఉత్సాహపడుదురనుటకు సందేహము లేదు.

మనము సాధనచేయునప్పుడు మన ఆవరణలో మన ప్రక్కన ఎవరో కూర్చున్నట్లుగ తెలియుట సామాన్యముగ సాధకులకు అనుభవమే. వీరిలో ఎవరు ప్రేతాత్మలు, ఎవరు జీవన్ముక్తులో తెలుసుకొనవలయును. సాధారణముగ మన వలన ప్రేతాత్మలు ఉపశమనమును పొందును. మన నుండి వాటికి ప్రాణ డిస్ట్రిబ్యూట్ అగును. జీవన్ముక్తులు మనతో కలిసి కూర్చున్న వారి ఆవరణలో మనము ఆనందపు వర్కింగును అనుభవించెదము. ఈ రెంటి తేడాను అనుభవము పొందినకొద్దీ గమనించగలము.

మనతొటి కలిసి యోగం చేసుకునే వర్గం ఇంకొకటి ఉన్నది. వారు మన తొటి సాధకులు. మనము కొన్ని సందర్భములలో మన సంకల్పముతో కొంత మంది సీనియర్ సాధకులను మనతో కలిసి గ్రూప్ ప్రాక్టీస్ కు ఆహ్వానించ వచ్చు. అప్పుడు వారు వారి యాస్ట్రల్ రూపములో వచ్చి మనతో కలిసి సాధనలో పాల్గొనుటకు అవకాశము ఉన్నది. (ఆవాహయామి పూజయామి అనగానే దేవతలు మన పూజలు అందుకొనుట కొరకు వచ్చి కూర్చున్నట్లుగ) ఆ విధముగ వచ్చి కూర్చున్నవారు మన యాస్ట్రల్ సైట్‌కు కనబడుట జరుగును. వారికి ఆధ్యాత్మిక ఉన్నతి కలుగక పోయినను తాపఉపశమనము, మన యోగ అవగాహన వచ్చును. మనతోటి ఎవరెవో కూర్చొని సాధనలో పాల్గొనుట గమనించుట జరిగినను మనము భయపడవలసినది ఏమీలేదు. మనకు ఎలాంటి ఇబ్బంది కలుగదు.

మానవ శరీరముతోటి మాత్రమే ఆధ్యాత్మిక ఉన్నతి సాధ్యము. అందువలననే జీవన్ముక్తులు కూడా జన్మకు వచ్చి మన యోగ ఫలితమును ఈ మన్వంతరములోనే పొందవలసి ఉన్నది. మరియొక మన్వంతరము ఉండదు. మనయోగము పిరియాడిసిటీని రద్దుపరచడమయినది.

మిగతా .... రాబోవు సంచికలో



# గ్రంథ పరిచయము

## "నేను"

## పవర్ ఆఫ్ మాస్టర్

**"ఆది" నుండి వెలువడిన జీవాణువు ద్వారా వెలికివచ్చిన సృష్టి అనేక రకములుగా పరిణమించుచూ, నాగరికతతో పాటు శోధనలూ, సాధనలతో ఎంతో అభివృద్ధిని సాధించినమాట యదార్ధమే అయినా - జరామరణములకు లొంగక తప్పడం లేదన్నది యదార్ధం. అందుకు కారణం 'జాతస్యమరణం' ధృవం' అన్న విషయం ధృడపడిపోవటం.**

**"నేను" వేరు లోకం వేరన్న అభిప్రాయాల ప్రేళ్ళూనుకు పోయినాయి. ఎక్కడికక్కడ స్వార్ధం పెరిగి సమాజం లోని ప్రతి హృదయం ఈనాడు అశాంతికి ఆలవాలమయింది.**

**మరి, ఈ సాధించిన ప్రగతివలన సామాజికులకు ఏమిటి పయోగం?అసలు ఈ 'నేను' అనే పదం ఎక్కడిది? ప్రతీక్షణం ప్రతీ నోటా వినిపిస్తున్న ఈ 'నేను' ఎవరు? దాని మూల మెక్కడో తెలుసుకోవడంతోపాటు ఎన్ని నేర్చినా ఎంత చేసినా మరణం బారి నుండి తప్పించుకునే మార్గం లేక అల్లాడుతున్న మానవ జాతిని అమరత్వం వైపు నడిపించే అమూల్యమైన యోగ విధానాన్ని మానవజాతికందించిన కరణాసముద్రులు, మహిమాన్వితులు మాస్టరుగారు!**

**సి.వి.వి. యోగ మార్గం గురించి తెలుసుకొని కొందరైనా ఈ యోగ సాధనతో పాటిమానవుల మరణరాహిత్యానికి సహాకరించి ధన్యులవుదామని 'నేను' అనే పుస్తకం వ్రాయటం జరిగింది.**

**మేధావులూ, శాస్త్రజ్ఞులూ కూడా దీని ప్రభావమును గమనించి ఈ యోగసాధనలో విశ్వమునకు మరిన్ని ఉపయోగకరములయిన ఫలితములను అందించగలరన్న విశ్వాశముతో వ్రాయడం జరిగింది.**

పైగా ఈ యోగంలో శ్రమ తక్కువ - చాలా తేలికయిన విధానం. వేగవంతమైనది - సురక్షితమైనది - తక్కువ సమయంలో చేయగలిగినది.శ్రద్ధ మాత్రం ముఖ్యం. ఈ యోగ ప్రారంభకులైన మాస్టరుగారికి ఒక్కసారి నమస్కరించి, శరీరం గమనించటం మాత్రమే చేయవలసింది. చేయదలచుకున్నవారు అనుభవజ్ఞులయిన సాధకులను సంప్రదించగలరని మనవి.

ఈ 'నేను' పుస్తకము గురించిన వివరములు:

రచయిత: జి. జయశ్రీ మల్లిక్

మొబైల్ నంబర్ : 99899 02453

పుస్తకం వెల : రూ.70-00

బల్క్ ఆర్డర్(25 కాపీలు అంతకు మించి) పైన 30 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును.

పోస్టు ద్వారా కావలసినవారు "జి.యస్.జయమ్.రావు ఎలియాస్ జి. జయశ్రీ మల్లిక్" పేర రూ.100-00 యమ్.ఓ.ద్వారా గాని క్రాస్డ్ డి.డి. ద్వారా కానీ ఈ దిగువ చిరునామాకు పంపవలెను. వి.పి,పి, ద్వారా కూడా పంపబడును.

మాఅడ్రస్:

జి. జయశ్రీ మల్లిక్
మాస్టర్ యోగా సెంటర్
డోర్ నెం.10-72,
బసవతారకరామానగర్,
యర్రబాలెం, 522503,
మంగళగిరి (మం) గుంటూరు జిల్లా
సెల్ నెం. 99899 02453,90006 34051

పరిచయ కర్త

జి. జయశ్రీ మల్లిక్



# సత్యయోగంలో సత్యవతి

## .. . . . గతసంచిక తరువాయి

ఆ తర్వాత తండ్రీ కుమారులిరువురిని వరదాచారి గారు తన ఇంటికి తీసుకుపోయాడు. అక్కడే వారు టిఫిను పూర్తిచేశాక చలపతిరావుగారొచ్చిన విషయం వరదాచారిగారు తెల్సుకొని చాలా సంతోషించారు. వాళ్ళ ఇంటికి కొద్ది దూరంలోనే ఉన్న లష్కరు బజారు మొదట్లో హాస్పిటల్ పెట్టుకొనడానికి-ఉండడానికి అనువుగా వున్నఇల్లు చూచి కిరాయి మాట్లాడి త్వరలో కుటుంబాన్ని తీసుకువచ్చి హాస్పిటల్ ప్రారంభించండి. ఇక్కడ మంచిగా జరుగుతుంది అని అభయమిచ్చారు వరదాచారిగారు.

వరంగల్లు నైజాములో వుందని, అక్కడ అంతా తురకం మాట్లాడుతారని వూరు ఎలా వుంటుందో ముందు చూచి పోదామని వచ్చిన తండ్రీ కుమారులిద్దరకు ఈ హటాత్పరిణామానికి దిగ్భ్రాంతి చెందారు. ఇదంతా మాస్టరు యం.యస్. - సి.వి.వి. గారి కరుణా కటాక్షమనుకొన్నారు. ఇప్పుడు డాక్టరుగారికి వరంగల్లులో తాను ప్రాక్టీసు పెట్టడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. క్రొత్త ఆశలు చిగురింపజేసాయి. గురుదేవుల దయవలన మంచి రోజులు రాబోతున్నాయి అనుభావనకలిగింది.

1957 డిసెంబరు 1వ తేదీన హనుమకొండ(వరంగల్లు) లో డాక్టరు చలపతిరావుగారు కుటుంబంతో సహా (భార్య, మొగపిల్లలు ముగ్గురు, ఆడపిల్లలు ఏడుగురు) కాపురం, హాస్పిటల్ పెట్టారు. సత్యవతిగారి యోగాభ్యాసం రెండు పూటలా సక్రమంగా సాగుచున్నది. హాస్పిటల్ పెట్టిన నాటినుండే ప్రాక్టీసు వూపందుకుంది. రోగులు బాగా రాసాగారు. గురుదేవుల దయవలన వచ్చిన రోగులకు వెంట వెంటనే రోగాలు తొలగటం, డాక్టరుగారికి మంచి పేరు రావటం జరిగింది. గుంటూరులో ప్రవేటు ఆఫీసులో ఉద్యోగం చేస్తున్న పెద్దకుమారునికూడా అదే ఆఫీసువాళ్ళు వరంగల్లుకు బదిలి చేశారు. హనుమకొండ(వరంగల్లు) ప్రాక్టీసు చాలా బాగుండటం, డబ్బుకు జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకపోవటంతో మంగళగిరిలో ఉన్న ఇల్లు అమ్మేసి హనుమకొండలోనో, వరంగల్లులోనో ఇల్లుకొందాం అనే ఆలోచనతో 1959 చివర్లో మంగళగిరి ఇల్లు అమ్మేసి వచ్చారు.

ఆ వెనువెంటనే పెద్దకుమార్తె రంగ కు నిజామాబాదు నుంచిపెండ్లి సంబంధం రాగా 1960 ఫిబ్రవరిలో పెళ్ళి చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకు సెప్టెంబరు 2వ తేదీన హృద్రోగంతొ డాక్టరుగారు వరంగల్లులో మరణించారు.

పెండ్లి ఖర్చులు, హృద్రోగం మందులు, వైద్యుల ఖర్చులకు ఇల్లు అమ్మిన మొత్తం ఖర్చయిపోయింది. చలపతిరావుగారు చనిపోయేనాటికి ఇంట్లోగానీ - బ్యాంకులోకానీ చిల్లి గవ్వకూడా లేదు. మళ్ళీ మొదటి యధాస్థితి! పెద్దకుమారుని జీతం నూట ఇరువై రూపాయలు. ఇంత పెద్దకుటుంబం ఇంత చిన్న జీతగాడిపై అదీ పట్టుమని ఇరువైరెండుఏండ్లు లేనివాడిపై బడింది. చలపతిరావువైపు బంధువులు ఎవరూ ఈ కుటుంబాన్ని గూర్చి పట్టించుకోలేదు. సత్యవతి వైపువాళ్ళు పరిటాల చెల్లెలు, పెత్తల్లి కుమారుడు వచ్చి మూడో ఆడపిల్లను (12 సం॥) మూడో మగ పిల్లవాడు ఆనందం (8 సం॥) చెరొకరు పెంచుతామని తీసుకు వెళ్ళారు. అక్కడ పిల్లలయెడ వాళ్ళ ప్రవర్తన సరిగా లేకపోవడం పిల్లలు ఏడ్వడంతో వుంటే కలిసి బ్రతుకుదాం - చస్తే అందరం కల్సి చద్దాం అని ఆ పిల్లలిద్దర్ని తిరిగి తన దగ్గిరకే తెచ్చుకున్నాడు పెద్దబ్బాయి "గోప".

ఆఫీసులో వచ్చేజీతం తక్కువైనా ఇన్సురెన్సు ఏజంటుగాను, క్యాలెండర్ల ఏజంటుగాను కుటుంబ పోషణకు సరితూగేల సంపాదన లభిస్తుండేది. మాస్టరుగారే అన్నీ నడిపిస్తున్నారనేవాడు గోప. పెద్దతమ్ముణ్ని బి.కాం. చదివించాడు. ఎ.పి.యస్.ఆర్.టి.సి. లో ఎకౌంటెంట్ గాను చిన్నతమ్ముడు ఆనందు బి.కాం. పూర్తి చేయించి సి.ఎ. ఇంటరు పూర్తి చేసేలా, ఇలా మాస్టరుగారి దయ కృపవలననే తమ్ములిద్దరిని ప్రయోజకులను చేసాడు. ఆడపిల్లలందరికీ మంచి సంభంధాలు తెచ్చి పెళ్ళిళ్ళు చేసి పంపాడు. తానూ ఇల్లు కట్టుకున్నాడు. మా పెద్దోడు. ఇదంతా వాడికి మాస్టరుగారు ఇచ్చిన శక్తిగాని మరేదీ కాదనేది సత్యవతి పండంటి తన కుటుంబాన్ని, కోడళ్ళు, అళ్ళుళ్ళను, మనుమలు, మనుమరాండ్లు ముని మనుమలు, మునిమనుమరాళ్ళు అందరినీ చూచుకుంటూ. తన భర్త పోయిన తరువాత చిన్నచిన్న తన పిల్లలను చూచి వీళ్ళను ఎలాపెద్దచేస్తానా అని ఎంతో భయపడిందో!!!

చిన్న తమ్ముడు ఆనందుకు మేనమామకుమార్తెతో వివాహం . . . సి.ఏ.



పూర్తిచేసిన తర్వాత ఆఫీసులో జీతం ఏర్పాటయింది. ఆ తర్వాత కరీంనగరులోస్వంతగా ఆడిటరు ప్రాక్టీసు పెట్టుకున్నాడు. పెద్దతమ్మునికి హైదరాబాదు బదిలీ అయింది. భార్యాపిల్లలతో అక్కడే కాపురం - ఉద్యోగం.

1979 లో గుంటూరునుండి హనుమాయమ్మగారు వరంగల్లు వచ్చి 'గోప' దగ్గిరవుండసాగింది. రోజు ప్రార్ధన జరిపిస్తుండేది. రాను రాను సాధకులు రాసాగారు.1979 ఆగష్టు నెల శ్రావణ పౌర్ణమినాడు యోగ సెంటరును ప్రారంభించింది. ఆ నాడు వచ్చిన సాధకులందరకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సెంటరులో 'మే' కాల్, శ్రావణ పౌర్ణమి, డిసెంబరు సమావేశములు ఆ నాటినుంచి నేటి వరకు సాగుచునే ఉన్నవి.

చిన్న కుమారుడు ఆనంద్ కరీంనగర్ లో ఆడిటర్ ఆఫీస్ స్వంతంగా పెట్టుకోవటం వలన సత్యవతి ఆనంద్ దగ్గిర వుండసాగింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ సమావేశాల తరువాత కరీంనగర్ వెళ్ళి మే-కాల్ సమావేశానికి వస్తుండేది. మే- కాల్ సమావేశం నుండి డిసెంబర్ సమావేశాల వరకు వుండి జనవరిలో కరీమ్‌నగర్ వెళ్తుండేది. ఇలా యోగ ప్రార్ధనలు వరంగల్లు లోను, కరీంనగర్ లోను సత్యవతి నిర్వహిస్తుండేది. యెందరొ అనుయాయులు యిరుప్రాంతములలోను ఆమెకు ఏర్పడ్డారు. సాధకులు సత్యవతిగారిని పెద్దమ్మగారని, 'గోప' భార్య సరోజినిని చిన్నమ్మగారని సంభోదిస్తుండేవారు.

2003 మే- నెలలో శ్రీ యన్.బి.వి. రామమూర్తి దంపతులు వరంగల్లు వచ్చి కరీంనగర్ వెళ్ళారు. అక్కడ కొన్ని రోజులు వుండి కరీంనగర్ నుంచి సత్యవతి గారిని తీసుకొనికారులో వరంగల్లు సెంటరుకు వచ్చారు. మే- 4వ వారం మొదట్ల యన్.బి.వి.రామమూర్తి దంపతులునేటుగా వరంగల్లు నుండి కుంభకోణం వెళ్ళిపోయారు. సత్యవతిగారు తన పెద్దకుమారుని చెంతనే ఉంది. శ్రావణమాసంలో వచ్చిన మాస్టర్ సి.వి.వి. గారి జయంతి ఉత్సవాలు సెంటరలో డాబా మీదపెండాల్స్ వేసి ప్రారంభించారు. జయంతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్లు కార్పొరేషన్ మేయర్ గారు హాజరై జయంతి కార్యక్రమాలను దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆ తర్వాత వారు వెళ్ళిపోయారు.మేయరు గారు వెళ్ళిన 10 నిముషములకే పెద్దపెట్టున గాలి వీచి వేసిన పెండాల్స్‌ను కూల్చివేసింది.

ఆ తర్వాత పెద్దగా వర్షం. సాధకులందరూ కలిసి మాస్టరుగారిఫోటోలు, ఇతర సామాగ్రిని ప్రక్కన ఉన్న ప్రార్ధనా మందిరం లోనికి మార్చారు. మందిరం క్రింది భవనంలో ఉన్న సత్యవతి గారు ఈ గాలి వాన చూచి హడలిపోయారు. పైన సాధకులందరూ ఎంత అవస్థ పట్టున్నారోనని భయపడ్డారు. ఇలా జరగటం ఇది మొదటి సారేమి కాదు. ఇంతకు ముందుకూడా నాలుగైదు సార్లు జరిగింది. ఇదంతా దృష్టిలో ఉంచుకొని పైన ప్రార్ధనలకుగాను విశాలమైన హాలు నిర్మించాలని సంకల్పం చేసింది. ఆ సంకల్పం 'గోప'తో చెప్పింది. అక్కడున్న సాధకులంతా విని డాబా పైన హాలునిర్మించటం మంచిదన్నారు. సత్సంకల్పాలు ఎప్పుడూ శ్రీఘ్రమే నెరవేరుతూ ఉంటాయి అనటానికి ఈ ప్రార్ధనా మందిరం (హాలు) నిర్మాణమే నిదర్శనం. తిరిగి డిసెంబర్2003 సమావేశాల నాటికి, మందిరం పూర్తికావస్తున్ననాటికి పది రోజుల ముందు వరంగల్లు లోనే సత్యవతి తీవ్ర అస్వస్థతకు లోనైనారు. నగరంలోని జయ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. మూడు రోజులలో ఆమె స్వస్థత పొంది హాస్పిటల్ నుంచి నేరుగా కరీంనగర్ వెళ్ళిపోయింది. కరీంనగర్ వెళ్ళిన మూడు నాల్గు రోజులకే సత్యవతి కాళ్ళు చచ్చు పడ్డాయి. లేచి నిలబడలేని పరిస్థితి ఏర్పడ్డది. మంచాన పడింది. మల మూత్రాలన్నీ మంచంలోనే. అందుకు ఒక సర్వెంటును పెట్టాడు ఆనంద్. అప్పుడు ఆడ పిల్లలు వచ్చి చూచి పోతూ ఉండేవారు. వరంగల్లు నుండి 'గోప' కూడా నెలకొకసారి వచ్చిచూచి పోతుండేవాడు. మన యోగ సాధకులు ఎక్కడెక్కడో ఉన్న వాళ్ళు కూడా వచ్చి చూచి పోతుండేవారు. ప్రేయరు వెనకటి మాదిరిగా చస్తున్నట్లు కన్పించక పోయినా సర్వ కాల సర్వావస్థలందు మాస్టర్ .... మాస్టర్ యం.యన్., మాస్టర్ ....కుంభకోణం స్వామీ! అంటూ పెద్దగా అరుస్తుండేది. ఏదో తెలియని శారీరక బాధపట్టున్నట్లుండేది. డాక్టరు వచ్చి చూచి అవన్నీ వయస్సువల్ల మామూలుగా వచ్చేవే గాని ప్రత్యేకించి రోగం లేదనేవారు. పొట్టలో గ్యాస్ వుందని అంటుండేది. ఏవో మాత్రలు వేసుకునేది. రానురాను ఆమెకు జీవితం పైన విరక్తి కలిగింది.

మిగతా .... రాబోవు సంచికలో



## ప్రత్యేక సాధన దినములు

## పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో మనయోగసాధనకు పాటించు

## ప్రత్యేక సాధన దినములు

సూర్యోదయం సమయములో ఉన్న తిధులను ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశీ లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

**04-7-2013** గురువారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్

**08-7-2013** సోమవారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

**22-7-2013** సోమవారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్

**24-7-2013** బుధవారం ధనిష్ట నక్షత్రం

**31-7-2013** బుధవారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్

**06-8-2013** మంగళవారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

**21-8-2013** బుధవారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్, ధనిష్ట

**20,21** తేదీలు శ్రావణ పౌర్ణమి కాన్ఫరెన్స్

**28-8-2013** బుధవారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్

**05-9-2013** బుధవారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

**17-9-2013** మంగళవారం ధనిష్ట నక్షత్రం

**19-9-2013** గురువారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్, ధనిష్ట

**24-9-2013** మంగళవారం కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్